కొద్ది ప్రతులు మాత్రమే ఉన్నవి.
"ఆకలి"
సంస్కృత కవులపుచరిత్రము కన్నుల కట్టినట్లు శ్రీ భవాని భట్టాచార్యులే వ్రాయబడిన నవలకు ఎక్కువ అనువాదము
వెల రు. 2-6-0,
దక్షిణ కావలెనంటే ఎక్కువ కొనువారికి ఇవ్వబడును.
మేనేజర్,
గోలకొండ పత్రిక.

Regd No 45
వెల ౦-౧-౪

గోలకొండ పత్రిక

గోలకొండ దినపత్రిక
చందా వివరములు

సంవత్సరం	రు. 25-0-0	30-0-0
ఆరుమాసములు	,, 13-0-0	15-8-0
మూడు మాసములు	,, 7-0-0	8-0-0
విడిపత్రిక		0-1-4

మేనేజరు
గోలకొండ పత్రిక

నంపుటము 5 | 101086 | హైదరాబాదు-దక్కన్ శా. శ. ౧౮౭౪ నందననామ సం॥ ఆషాఢ శు॥ ౪ (26-6-1952) గురువారము | సంచిక 145

హైదరాబాద్ప్రభుత్వంకూడ డీకంట్రోల్‌కు సుముఖమేనని ముఖ్యమంత్రిప్రకటన

నగరవాసికి వెలాఖరుకు ఖుష్వార్తలు

అవసరమే పట్టితే సిర్పూరు పరిశ్రమల్ని రాష్ట్ర ప్రభుత్వమే నడుపుతుందట

హయిద్రాబాద్, జూన్ 25

"ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాలు డీకంట్రోల్‌కు సుముఖంగా ఉన్నాయి. వాటిలో హయిద్రాబాద్ రాష్ట్రంకూడా ఒకటి." అని నేడు ఢిల్లీనుండివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావుగారు విమానాశ్రయంలో కలుసుకున్న పత్రికా విలేఖరులతో ముచ్చటించి ప్రకటించారు. డీకంట్రోల్ విషయం ఆలోచించడానికి కేంద్ర ఆహారమంత్రి కిద్వాయి యీ నెలాఖరుకో వచ్చే నెల మొదట్లోనో హయిద్రాబాద్‌కు వస్తున్నారట కూడా.

వచ్చే ఏప్రిల్‌నుండి హోలీనాణాలు రద్దు

న్యూఢిల్లీ, జూన్ 25

హయిద్రాబాద్ రాష్ట్రంలో చలామణిలోఉన్న హోలీ నాణాలు, రూపాయి నోట్లు [illegible] ప్రకటించారు.

శ్రీ విఠల్‌రావు కవిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి హయిద్రాబాద్ పేపర్ కరెన్సీ చట్టప్రకారం అమలుల్లోకితేబడిన యితర హోలీనోట్లు (రూపాయితప్ప) ఆ చట్టంద్వారా ఏప్రిల్‌నుండి రద్దవుతాయని అన్నారు. హయిద్రాబాదు కరెన్సీని ఉపయోగించేటి ప్రయత్నంగా స్టేట్ బ్యాంకులో ఏర్పాట్లు చేసుకొని రిజర్వుబ్యాంకు స్టేట్‌లోని 2వ కేంద్రాల్లో కరెన్సీనోట్లను స్థాపించింది. హయిద్రాబాద్, సికిందరాబాద్‌లలోని యాంపీయల్ బ్యాంకులో రెండుతక్కువ నాణాలడిపోయి ఏర్పాటయ్యాయికూడా. ఈ చెట్టులో హయిద్రాబాద్ కరెన్సీకి పరిపోయిన ప. జి. కరెన్సీ యివ్వబడగలదు. హోలీకిన్నా రద్దయిన పిల్లనాణాలు కూడా ఎంతకాలం అవసరమైతే అంతకాలం చలామణిలోఉన్న హోలీ డబ్బుతో మార్చుకోడానికి ట్రెజరీల్లో ఏప్రిల్ ట్రెజరీల్లోఏర్పాట్లు చేయబడగలదనుకూడా.

బలవంతాన హిందీ రుద్దకండి

కొత్తరాష్ట్రాలకు మద్రాసు గవర్నర్ విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 25

బలవంతాన మీ భాషను దాని ణాత్యాంశాన్ని రుద్దకండి అని నేడు మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశం కొత్తరాష్ట్రాలకు ఒక విజ్ఞప్తి కావించాడు. హిందీభాష బలవంతాన కాక ప్రేమభావంతోను సహనశీలంతో వ్యాప్తిచెందాల్సి ఉందని ఆయన సూచించాడు.

"ఇంగ్లీషుభాష బలవంతపెడక లేయ. ఆ భాషపట్ల ప్రేమతోప్రజలు దాన్ని నేర్చుకున్నారు. అంతర్జాతీయవ్యాప్తి, భాషాపుష్టి ఆంగ్లాన్ని మన దేశంలో వ్యాప్తికి తెచ్చాయి." అని ఆయన యీ సందర్భంలో అన్నాడు.

మద్రాసులోని జైళ్ళ శాఖలవారి విగ్రహాలలో కట్టబడిన అగ్రి చంద్ మాన్యుల్ కళాశాలను ప్రారంభిస్తూ నేను శ్రీ ప్రకాశంపై అభిప్రాయం కలిగి ఉన్నాను. ఆయన ఆర్థికమంత్రి ఆజాద్‌కు, ఆహార మంత్రి కిద్వాయికు, ప్లానింగ్‌మంత్రి శ్రీ నంజప్పకు, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు ఆర్. కె. పాటిల్‌కు కలుసుకున్నారు.

బూర్గుల రామకృష్ణరావుగారు (ప్రధానమంత్రి హోదాలో) విద్యామంత్రి ఆజాద్‌లోను ఉన్నారేగా విశ్వవిద్యాలయం యూర్పునుండి తిరిగి యూరపుకు ఇచ్చటనుండి కేంద్రం తలపెట్టిన యూర్పుకు పంపేస్థానాలను కొందరు ప్రశ్నలుగా ఉన్నారని తెలిపారట. దానిమీదట నెహ్రూ, ఆజాద్‌లు యిద్దరూకూడా ప్రాంతీయభావాలకు చెల్లుతకులుకు దన్ను అభిప్రాయంతో కేంద్రం తలపెట్టిన వ్యతిరేకించడం ఆహారహితమైనదనీ యీ యూర్పుజరిగినప్పటికీజాతీయ భావహిందీకి ఎంతగా అభివృద్ధిఅయ్యే అవకాశంతోటో అంతకాలకాశాయా ప్రాంతీయ భావాలకుకూడాఉండగల దనవచ్చె పోరాట విశ్వవిద్యాలయం యూర్పు విషయమై! యితర విషయాలే నున్నా చర్చించబడ్డాయా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి ఢిల్లీలో విస్తరంగా చర్చలు జరిపేందుకు ఆస్కారమే లేదనీ యూర్పు విషయమై సమాలోచించడానికి వేరే కమిటీ నియమించవలసిన పనిని ఆ కమిటియే చూసుకుంటుందనీ అన్నారు.

ఫెడరల్ ఆర్థిక కమీషన్ వారు జులై 19న హయిద్రాబాద్‌వచ్చి నాల్గురోజు లుంటారనీ అప్పుడు ఎక్కువ ఆర్థిక సహాయానికై హయిద్రాబాద్ ప్రభుత్వం కేంద్రానికి అభ్యర్థన అందజేస్తుందనీ రామకృష్ణరావుగారన్నారు:

కౌలుదారీ చట్టాన్నిగూర్చి ఆయన ఆర్. కె. పాటిల్‌తో సంప్రదించి వచ్చారు. కొన్ని విషయాల్ని ఆయన పాటిల్‌నుండి సేకరించారు: ప్రస్తుత అసెంబ్లీ సెషన్‌లో కౌలుదారీచట్టం సవరిస్తూ బిల్లును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి తలపోస్తున్నారు.

కేంద్ర ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డికూడా హయిద్రాబాద్ ముఖ్యులతో కలుసుకోదలచినప్పటికీ ఆయన ఢిల్లీలో లేకపోవడం అది సంభవించలేదు. సిర్పూరుమిల్లుల్ని కేంద్రం తీసుకోవడం విషయమై ప్లానింగ్‌కమీషన్ వారు ఏదైనాసలహా యిచ్చారా అన్న ప్రశ్న కావిషయం ప్రకటించారు.

పరిషత్తు శిక్షణ తరగతులు

హయిదరాబాదు, జూన్ 25

పరిషత్తు ప్రధాన కార్యదర్శిగారిట్లు ప్రకటిస్తున్నారు:

"పరిషత్తు పరీక్షలలో చేసుకొను అభ్యర్థుల సౌకర్యార్థమయి నగరములో వివిధ ప్రాంతములందు శిక్షణ తరగతులు నడుపుటకై నిశ్చయించడమైనది. కావున వత్తిపీసుండి చేసుకొనదలచిన అభ్యర్థులు పరిషత్ప్రధాన కార్యాలయమునకు 30వ తేదీలోగా అభ్యర్థి పత్రములు పంపుకొనవలయును. స్త్రీలకు ప్రత్యేక వసతులు కల్పింపబడును.

వివరాలు ప్రధాన కార్యాలయము, రామకోటినుండి ప్రతిదినము సాయంకాలము 5.౦౦ గంటలవరకు తెలుసుకొనవచ్చును.

పోదరకార్యకర్తల భాషాశిక్షణ తరగతుల సమాప్తమయిన మే 1952లో జరిగిన పరిషత్తు పరీక్షలు సక్రమముగా నిర్వహింపబడినవి. జూన్ 18, తేదీల నాటి స్థానిక పత్రికల ద్వారా మరియు 21వ తేదీ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రికలద్వారా ఫలితాలు ప్రకటింపబడినవి. పుస్తకపూర్వపరీక్షకు ప్రాథమిక పరీక్షకు 0.8.0 మాధ్యమిక పరీక్షకు రు. 1-0 0, పరిశోధకపరీక్షకు రు. 2-0 రూపాయలు, విశారద పూర్వోత్తర భాగ పరీక్షల విభాగము, 13, రు. 2-0 రూపాయలు భారతీయ నాణెములు ప్రధాన కార్యాలయమునకు మనియార్డర్లు చేయాలి. పరీక్షా వివరము అనుమతి పత్రసంఖ్య విలాసము మొదలగు వివరాలతో విజ్ఞప్తి పత్రములు ఈనెల 30వ తేదీవరకు పంపుకొనవలసినవి. తరువాత పంపబడు విజ్ఞప్తి పత్రములు, పునర్విచారణ శుల్కములు ఆమోదించబడవు. పునర్విచారణఫలితాలు జూలైమొదటి వారములో తెలుపబడును.

కళాశాలల సీటుకు ప్రభుత్వ జోక్యం

వదులుకోవడానికి మద్రాసు ప్రభుత్వ నిశ్చయం

మద్రాసు, జూన్ 25

మెడికల్ ఇంజనీరింగ్ కళాశాలలు మొదలైన వృత్తివిద్యా కళాశాలల్లో విద్యార్థులను చేర్చుకొనడంలో ప్రభుత్వానికిగల రిజర్వేషన్ అధికారాల్ని మద్రాసు ప్రభుత్వం రద్దుపరుస్తున్నదని నేడు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి పత్రికావిలేఖరుల గోష్ఠిలో తెలిపారు. ప్రస్తుత నిబంధనలప్రకారం ఇంజనీరింగ్ కళాశాలలో 2½ సీట్లు, మెడికల్ కళాశాలలో 15 సీట్లు ప్రభుత్వ యిష్టానుసారం భర్తీచేయబడుతున్నాయి. ఇకముందు ఆ రిజర్వేషన్ రద్దు. వచ్చిన విద్యార్థులను చేర్చుకొనే అధికారం పూర్తిగా ఆయా కళాశాలాధికారులకే దక్కేటట్లు చేయడానికి మద్రాసు ప్రభుత్వానిశ్చయించింది.

కాగా కళాశాలల సీట్ల విషయంలో ప్రభుత్వ జోక్యాన్ని మద్రాసుప్రభుత్వంవదులుకుంటున్నదా తప్పకేమో తెలుపబడలేదని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

"మేనేజింగ్ ఏజన్సీ నూర్పుకై కొందరు పారిశ్రామికులతో హయిద్రాబాద్ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నది. అవిఫలిస్తే సరేసరి. లేకపోతే ఆమిల్లుల్ని ప్రభుత్వమే నడుపుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెసువారినిజాయితీకి కొంగొత్త పరీక్ష

భూదానయజ్ఞానికి విరాళమివ్వాలని స్వామీజీ సూచన

హయిదరాబాదు, జూన్ 25

హయిదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ నేటి సమావేశంలో నిన్న కార్యవర్గం ఆమోదించిన భూమి సంస్కరణల తీర్మానాన్ని, కాంగ్రెసు సంస్థను పునఃపటిష్ఠం కావించడం విషయమై తీర్మానాన్ని అంగీకరించిన. ఈ సమావేశంలో స్వామీజీ, ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ప్రసంగించారు. నేడే ఢిల్లీనుండి తిరిగివచ్చిన రామకృష్ణరావుగారు విమానాశ్రయంనుండి నేరుగా గాంధీభవన్‌కేవెళ్ళి యీ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీరామానందతీర్థ జనరల్ ఎన్నికలకు సంబంధించిన పరిస్థితిని సమీక్షించుకొన్నట్లయితే కాంగ్రెస్ ఓడిపోవడానికి ప్రధానంగా కాంగ్రెస్‌వాదుల్లోను సాధారణంగా ప్రజల్లోను నిరాశాభావం ఏర్పడడమే కారణమనీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి గనుక యీ ప్రాంతాల్లో కాంగ్రెస్ సంస్థ పునరుజ్జీవించడానికి పాటుపడుతుందనీ పేర్కొన్నారు. తమ అభివృద్ధి హింసావిధానం వదికాదని ప్రజలు తెలుసుకుంటున్నారంటూ ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించేస్తుడు ఎక్కడా లేనిప్రత్యేక పరిస్థితులు సంస్థానంలో ఉండి ఉన్నాయని అన్నారు. స్టేట్‌లో ప్రజాస్వామికానికి అపాయకరమైన విద్రోహశక్తి మరొకటిపనిచేస్తున్నదనీ దాని దుష్కృత్యాలు తెలంగాణాలో ప్రకటితమయ్యాయి. ఈ శక్తిని పెరగనిస్తే ప్రజాస్వామికమే నశిస్తుంది. కనుక ప్రజాస్వామ్యవ్యతిరేక శక్తులతో పోరాడి దృఢనిశ్చయంతో తాను అధ్యక్షపదవిని స్వీకరించినట్లు స్వామీజీ తెలిపారు. కమ్యూనిస్టువిధానం అవలంబిస్తే అభివృద్ధికి వస్తామనుకొన్న వారిని ఉద్దేశించి ఆయన ప్రజాస్వామిక పద్ధతివల్ల మాత్రమే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

స్వామీజీ తన ఉపన్యాసంలో యిలాఅన్నారు.

"కాంగ్రెసుప్రభుత్వం స్థాపించబడింది. కాంగ్రెస్ వాదులే దానికి వెన్నెముకవంటివారు కనుక వారు ప్రజాభిప్రాయానికి గౌరవించి నిష్ఠతో వర్తించాలి. వారు తమ కార్యక్రమ విధానాన్ని మార్చుకోవాలి. నిర్మాణ కృషికి సమయం ఆసన్నమైంది. కృషి విలువఫలితాలమీదనే ఆధారపడి ఉంటుంది. అందువల్లనే నేను విభిన్నాంగ్రెస్ కమిటీలను పునర్నిర్మించడానికి తలపోస్తున్నాను.

భూమిసమస్య ప్రధాన సమస్య సమస్య కాంగ్రెస్‌కొలువారధర్మఘాలను ఏర్పాటుచేయడం భూదాన యజ్ఞాన్ని ప్రోత్సహించడంకన్నా. కాంగ్రెస్‌వారుల నిజాయితీ పరీక్షకు పెట్టబడుతుంది. కాంగ్రెస్ వారులంతా ఆత్మపరీక్ష కావించుకోవాలి గా విజ్ఞప్తి చేస్తున్నాను. సంస్థలో విశ్వాసమున్నట్లు నిరూపణకుగాను వారు భూదానయజ్ఞానికై తమకున్న భూముల్ని విరాళంగా యివ్వాలి. ఇది ఆదేశం కాదు, స్వేచ్ఛగా కర్తవ్యం మాత్రమే.

నగరం ఎలాఉన్నప్పటికీ ప్రజలకు కాంగ్రెస్ పరిస్థితిలో విశ్వాసం ఉంది. మనం మన పార్టీలో ప్రమత్తులై ఉండాలి. అందుకనే నేను ఆ పదవిని స్వీకరించాను. కాంగ్రెస్ కార్యక్రమం పరిపూర్ణమవడానికి క్రమశిక్షణపార్టీ శ్రేయస్సుకే కాక ప్రజాస్వామ్యధోరణ శ్రేయస్సుకే అత్యవసరం,

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు పాల్గొంటూ ప్రజాసేవకులను సమీపించి పరిపాలనా యంత్రాంగం మారాల్సి ఉందనీ జాతి నిర్మాణానికి ప్రజలశక్తి సంతతిని కేంద్రీకృతంగా ఉపయోగించడం ముఖ్యమనీ అధికోత్పత్తికి క్రొత్త విధానాలు అవలంబించడం వల్లనే యీ సాధ్యమనీ అన్నారు.

స్టేట్‌లో హిందీ ప్రచారం

స్వామీజీ అధ్యక్షతన అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 25

హైదరాబాద్ రాష్ట్రంలో హిందీభాషా ప్రచారం నిమిత్తం రిపబ్లిక్ అధ్యక్షులు బాబూరాజేంద్రప్రసాద్ శుభాశీస్సులు పొందిన ఒక అడ్‌హాక్‌కమిటీ ఏర్పాటు కావించబడింది. దీంలో యీ క్రింద ఉదాహరించబడినవారున్నారు:

స్వామీ రామానందతీర్థ (అధ్యక్షులు), డా॥ మేహర్‌చంద్, డా॥ చెన్నారెడ్డి (ఉపాధ్యక్షులు), వి. అంజనేయశర్మ (కార్యదర్శి), అన్నారావు, నవాబ్ జైర్‌యార్‌జంగ్, ఎం. నరసింగరావు, ఎస్. ప్రతాపరెడ్డి, బాబాసాహెబ్ పరాంజపే, ఎస్. ఎ. వాఘ్మారే, పి. హనుమంతరావు జడులాపురం కేశవరావు, కృష్ణమాచారిజోషి, ఆర్. ఎం. జోషీ, డా, ఆర్యేంద్రశర్మ, బద్రీవిశాల్‌పిట్టి. బాబూసాహెబ్ దేశపాండే, శ్రీ ఎస్. తిమ్మరాజు, రామకృష్ణధూత్.

'మాయమైన డిటెన్యూ'

న్యూఢిల్లీ జూన్ 25

ఎక్కడ ఉన్నాడో ఏ స్థితినాడో పోలీసులకే తెలియని ఒక డిటెన్యూకేసు ఒకటి నేడు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. డిటెన్యూ తప్పించుకున్నదీ, శేకవిదుదలైనదీ తెలియడంలేదు.

బి. జనార్దనాచారి అన్నవ్యక్తికథన భూస్వామి సరంకుశత్వానికి పడలేక కృష్ణాజిల్లాలోనిన్వ్‌గామనుండి విశాఖపట్నం వెళ్ళాడు. కాగా భూస్వామి పట్టువదల పట్టి అతనిపై హత్యాపరం మోపాడు. హత్యంలేనందున 1951 జూన్ 17 న జనార్దనాచారి విడుదలయ్యాడు. అయినా వెంటనే అతడు అరెస్టు కాబడి హయిద్రాబాదుకు తేబడ్డాడు. 1950 ఆగస్టు 2 వరకూ జనార్దనాచారి బంధువులు కలుసుకోగలుగుతూ వచ్చారు. తర్వాత అతనిజాడ తెలియడమేలేదు.

పిమ్మట జనార్దనాచారి సోదరుడు జనార్దనాచారితరఫున హయిద్రాబాదు హైకోర్టులో హెబియస్ కార్పస్ దరఖాస్తు పెట్టారు. ఎన్నిసార్లు విచారణకు వచ్చినప్పటికీ ప్రభుత్వం డిటెన్యూతో కోర్టులో హాజరు పెట్టలేదు. చివరకు 1951 సెప్టెంబరు 5 న హయిద్రాబాదు ప్రభుత్వం ఆ డిటెన్యూ కృష్ణాజిల్లాలోని మద్రాసు పోలీసుల వశం కావించబడ్డాడు కనుక హయిద్రాబాదు డిటెన్యూ కాడని తేలిందికాని వివరాలందజేయలేదు. నెహ్రూగారు, హయిద్రాబాద్ మద్రాసుప్రభుత్వాలకు అనేక అర్జీలు పెట్టుకోగా జనార్దనాచారి అన్న డిటెన్యూ తమకు అందజేయబడినట్లు రికార్డేమీ లేదని మద్రాసు ప్రభుత్వంనుండి డిటెన్యూసోదరునికి తెలుపబడింది. కాగా ఆ డిటెన్యూ ఏమైనదీ అటు మద్రాసు ప్రభుత్వానికి తెలియదు, ఇటు హయిద్రాబాద్ ప్రభుత్వానికి తెలియదు.

ఇప్పుడు 'ఆయాయమైన' డిటెన్యూ సోదరుడు ఆడిటెన్యూనుకోర్టులో హాజరుపరిచి విడుదల చేయవలసిందిగా సుప్రీంకోర్టుకు హెబియస్ కార్పస్ దరఖాస్తు పెట్టుకున్నాడు,

సింగ్‌మన్‌పై హత్యాప్రయత్నం

ఆరోగ్యంలో యిది నాలవ పర్యాయం

సియోల్, జూన్ 25

దక్షిణకొరియా రిపబ్లిక్ అధ్యక్షుడు సింగ్‌మన్‌రీపై నేడు 4వపర్యాయం హత్యాప్రయత్నం జరిగింది. 1945 నుండి సింగ్‌మన్‌రీపదవికి యిది పూర్వం మూడు ప్రయత్నాలు విఫలమయ్యాయి.

సింగ్‌మన్‌రీ కొరియా యుద్ధపు ద్వితీయ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి వచ్చినప్పుడు ఒకవ్యక్తి నేడతని రివాల్వరుతో కాల్చ ప్రయత్నించాడు కాని అతి వాల్వర్ దూరానికి కొట్టివేయబడడంతో విఫలమయ్యాడు. హత్యాప్రయత్నం కావించిన వ్యక్తి 15 సంవత్సరాలవాడు. కొరియా రైతులు ధరించే పాచుగు పాటి గోధుమరంగు దుస్తులు ధరించి తిన్నాడు. ఈతనిని సింగ్‌మన్‌రీ బాడీగార్డులు పోలీసులు వెంటనే అరెస్టు చేశారు. ఈతడు పేరు యూహీహాన్ అనీ చేశాడుండి అయిదుగురు [illegible] వచ్చాడనీ తెలియవచ్చింది.

యూహీ కొరియాలోని 'కొరియా న్యాయ, రక్షదానసమితి' అని పేరుగల ఒకరహస్య కమ్యూనిస్టు సంస్థకు సంబంధించినవాడు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర కొరియా ప్రభుత్వకక్షణ తుంతిగా ఉంటున్న కిమ్‌వాన్‌గాంగ్ నాయకత్వాన యీసంస్థ వైనాలో చాలా కాలంనుండి పనిచేస్తున్నది. ఈసంస్థకు సంబంధించిన సమాచార మేమీ తమకు తెలియదని మిలటరీఅధికారులంటున్నారు. అయినా వ్యూహాలోని మిలటరీ పోలీస్ కేంద్రంలో యూహీ హత్యాప్రయత్నాన్ని గూర్చి విచారణ నేడు ప్రారంభించబడింది. కొందరు ప్రతివాదులవారు మాత్రం సింగ్‌మన్‌రీపదవిని నిరసించేయడానికి ప్రతివాదులను బలహీనపరచడానికి హత్యాప్రయత్నం జరుగకుండబడినదని అభ్యర్థిస్తున్నారు.

యాలూనది ప్లాంట్లపై బాంబుదాడి యోగం

పాకిస్థాన్ మోటులో గోపాలవాయిదాతీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, జూన్ 25

చైనాకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేసే యాలూనదిమీద విద్యుచ్ఛక్తి ప్లాంట్ల మీద రెగబడి అమెరికా విమానాలు బాంబుల వర్షం కురిపించడం దాదాపు కొరియాయుద్ధంలైనాకు పైగా ప్రపంచ మంతటికీ వ్యాపించే ప్రమాదం ఉందటూ నేడు పార్లమెంటులో ఎ. వి. గోపాలన్ చర్చను లేవనెత్తినవారు తీర్మానాన్ని స్పీకరు మూలంగా త్రోసివేశారు.

యాలూనది మీద హయిడ్రో ఎలక్ట్రిక్ ప్లాంట్లమీద సోమవారం నాడు అమెరికా విమానాలు బాంబులు వేశాయి. ఈ ప్లాంట్లనుండి ఉత్పత్తి అయ్యే 6 లక్షలకిలోవాట్ల విద్యుచ్ఛక్తిని మంచూరియా కొరియాలు వాడుకొంటున్నాయి. దాదాపు యీ ప్లాంట్లలో యాభయి మంతుల వరకు సోమవారంనాడు బాంబులకు గురిఅయ్యాయి. అవలు యీ ప్లాంట్లను రక్షించుకోవాలన్న శ్రద్ధతోనే చైనా కొరియా యుద్ధంలో జోక్యం కల్పించుకుందన్న అభిప్రాయం కూడా ఒకటి వుంది.

ఎ. కె. గోపాలన్ వాయిదాతీర్మానం సూటుగా లేకటూ అత్యవసరవిషయాలను గురించి చర్చించదలిచినప్పుడు తగిన పద్ధతిచూపిన్నే కరించడానికి ముందుగా స్వల్ప వ్యవధి ప్రశ్న సేయడం నబలైనదని అని స్పీకర్ సూచించారు. చర్చించ బడాల్సిన విషయం అత్యవసరమైనదైతే ఏం చేయాలని ఒకసభ్యుడు ప్రశ్నించారు దానిపై మావలంకర్ [illegible] అదేవిధానం అనుసరించాలని [illegible] మీదనే పడుతున్నా తగిన పద్ధతిచారంలేకుండా చర్చలు పొగుచేయడానికి అన్నారు. 'అక్కడి పరిస్థితులు తెలుసుకుంటున్నామో మనకు తెలియదు. పత్రికల్లోవచ్చిన వార్త ఆధారంగా వాయిదా తీర్మానాలు తేబడరాదు. ప్రభుత్వం ఆవిషయమై విమర్శించిన్నదో తెలుసుకోడానికి స్వల్పవ్యవధి ప్రశ్న వేయాలి. ఆప్రశ్న అంగీకారయోగ్యం అయితే కానిదీ తేల్చబడాలి. నేను దాన్ని అంగీకరించేట్లుచేస్తాను.' అని మావలంకర్ తెలిపారు.

ఎస్. ఎస్. మోర్: పత్రికల్లో వార్తను నిశ్శమైన సమాచారంగా గ్రహించరాదా?

స్పీకర్. నిజులేదు. పేపరు వార్తలాధారంగా తీర్మానాలు అంగీకరించడం పార్లమెంటరీ విధానంకాదు. పత్రికల్లో వార్తలు నిజాలే కావనవలసిరంలేదు. వాటికి ఆధారం చేసుకుంటే పార్లమెంటులో పత్రికల వార్తలుతప్ప యింకేవీ చర్చకు రావడానికి వీలుకాకపోయేదేమో.

మోర్: కామన్స్‌సభలో అలనా అలాఉంది?

స్పీకరు: ఇదే పద్ధతిఉంది.

ఒకరు: కామన్స్ సభలో వారు యిది చర్చించారు.

స్పీకరు: బహుశా అట్లేకి ఎక్కువ సమాచారం తెలిసిఉంటుంది. అక్కడ కూడా స్వల్పవ్యవధిప్రశ్న వేయబడింది

కేలాయుధన్: అక్కడ రెండు నిమిషాల వ్యవధి యిచ్చి ప్రశ్న వేయవచ్చు. ఇక్కడస్వల్పవ్యవధి ప్రశ్నకు మూడునెలలు పోతేగాని రాదు.

ఎస్. ఎస్. ముఖర్జీ: కామన్స్ సభలో వచ్చిన వార్తయొక్క న్యాయసమాప్తైనా మీరు పరిగ్రహించగలా?

స్పీకరు అట్టి అవకాశం ఉండదని సమాధానమిచ్చారు.

అనిసీతికి నిలయం, బొంబాయి

బొంబాయి, జూన్ 25

మూడేళ్ళ పిల్లవాడు స్వస్థలానికి తిరిగి వచ్చిన యం. పి. మాజీ గవర్నరు శ్రీ మోడీ తనకు బొంబాయి నగరం బ్లాక్ మార్కెటీర్లకు, రాకెటీర్లకు యిక్కడ అనిసీతికి నిలయంగా ఉన్నట్లుకనిపిస్తున్నదన్నారు.

నేటి అద్భుతము

ఇంతకుముందు అనేక ఔషధములను వాడి నిరాశచెందిన వారు మా వద్దకు తప్పక రావలెనని కోరుచున్నాము. వారు ఆదుర్దా చెందవలసిన అవసరము లేదు. నాంపల్లిలో పయిదియా కయాంగా ఎదురుగ నున్న,

కుల్‌దీప్ మెడికల్ హాలులో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన పునఃశక్తి నిపుణుడగు

డాక్టర్ చోహాన్

గారి సలహాను పొందవలెను. నరముల బలహీనత, అశక్తత, ఇంద్రియ నష్టము, మరి ఇతర రోగముల చికిత్స చేయుటకు ఆయన ఇటీవల క్రొత్త విధానమును కనిపెట్టినారు. వారి సలహాను పొందుడు. కోలుపోయిన యౌవనమును మరల సంపాదింపుడు. సలహా సమయములు: ఉదయము 8 గంటల నుండి 1 గంటవరకు, సాయంత్రము: 4 నుండి 8 గంటల వరకు.



ది
బ్యాంక్
ఆఫ్
బరోడా
లిమిటెడ్

హెడ్ ఆఫీసు బరోడా
హైదరాబాదు బ్రాంచి ఆఫీసు
పాతరాహా ఉస్మాని
ఫోన్ నెం: 4141.

నిర్ణయింపబడిన మూలధనము రు. 2,40,00,000
జారీచేయబడిన, చందాచేయబడిన మూలధనము రూ. 2,00,00,000
పిలువబడిన చెల్లించబడిన మూల ధనము రూ. 1,00,00,000
రిజర్వు ఫండు రూ. 1,28,00,000

జనరల్ బ్యాంకింగ్ మరియు ఫ్యారిన్ ఎక్స్‌ఛేంజి వ్యాపారము జరుపబడును.

పి. ఎన్. మెహతా
ఏజెంటు

మ్యాత్యూస్ ది సోజా
జనరల్ మేనేజరు
(A. A.)

గోలకొండ పత్రిక

సంపుటము సం॥ ఆషాఢ శుక్ల ౪ గురువారము

గ్రామోద్యోగులు

భారతదేశపు అన్ని ప్రాంతాలలోవలెనే హైద్రాబాద్ స్టేటులోగూడ గ్రామోద్యోగులు వంశపారంపర్యంగా పనిచేసే ఆచారమున్నది. కొంతకాలమునుండి వారు తీవ్రవిమర్శలకు గురియగుచున్నారు. తమ పొరపాట్లను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకొనే అభిప్రాయంతో ప్రభుత్వాధికారులుగూడ యీ విమర్శలో పాల్గొంటున్నారు. ఇక రాజకీయపక్షాల విషయము చెప్పనవసరములేదు. అన్ని ప్రభుత్వశాఖలలో నున్నట్లు గ్రామోద్యోగులలోగూడ అరి నీతి వ్యాపించియున్నమాట వాస్తవమే. కాని మేమింతకు పూర్వము చెప్పినట్లు దీనిబాధ్యత ప్రభుత్వాధికారులదిమాదనే యున్నది. ఇట్లున్నను గ్రామోద్యోగులు ఒక ప్రక్కనుండి ప్రజల విమర్శలకున్ను, మరొక ప్రక్కనుండి ప్రభుత్వ విమర్శలకు గురియగుచు ఆడకొత్తులోని పోకవలె నలిగిపోవుచున్నారు. ఈ విధానాన్ని రద్దుపరచుటకుగూడ ఆలోచనలు జరుగుచున్నవి.

గ్రామోద్యోగులు తమ తమ గ్రామాలలో ప్రాధాన్యము, పలుకుబడిగల వ్యక్తులనియు, వారున్నూ ప్రభుత్వ యంత్రాంగములో ఒక ముఖ్యభాగమేనని గుర్తించుట అవసరము. ప్రభుత్వోద్యోగులు వీరి గౌరవమర్యాదలకు భంగకరంగా ప్రవర్తించినయెడల శాలక్రమేణా గ్రామాలలో ప్రభుత్వాధికారమునకు దెబ్బతగులునని గ్రహించి, వారియెడ సక్రమముగా ప్రవర్తించవలెనని మద్రాసు ప్రభుత్వం వివిధశాఖల ఉద్యోగులను హెచ్చరిస్తూ వెలువరించిన ప్రకటన గమనించదగియున్నది. మద్రాసు ప్రభుత్వ ప్రకటనలో యిట్లు వివరించబడినది –

"ప్రభుత్వోద్యోగులు గ్రామోద్యోగులపట్ల అనుసరిస్తున్న విధానము పలుమారులు ప్రభుత్వపరిశీలనకు వచ్చింది. తాలూకా ఆఫీసులకు హాజరయ్యే గ్రామోద్యోగులను తగు మర్యాదలలో చూడవలసిందని ప్రభుత్వం 1920 సంవత్సరంలోనే రెవిన్యూబోర్డుకు ఉత్తర్వులిచ్చింది. 1932 లో తిరిగి యీ ఉత్తర్వులు పునరుద్ఘాటించబడినవి. మరల 1946 లో గ్రామోద్యోగులను మర్యాదగా చూడవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లనుకోరింది. ఈ ఉత్తర్వును అధీనఉద్యోగులకు తెలిపి, వానిప్రకారం నడుచుకొనేటట్లు చూడవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వుచేసింది.

గ్రామోద్యోగుల సంఘ కోరిక ననుసరించి జమాబందీ పనిమీదవచ్చే గ్రామోద్యోగులు కూర్చొనుటకు ఏర్పాట్లు చేయవలసిందిగా నిరుడు ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. ఇన్ని ఉత్తర్వులున్నా గ్రామోద్యోగులకు, వారిహోదాకు తగిన మర్యాదలుజరుగుటలేదని ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతూనేవున్నవి. స్వగ్రామంలో గ్రామోద్యోగి ప్రధానమైన పలుకుబడిగలవ్యక్తి అనిన్నీ, అతడు ప్రభుత్వ యంత్రాంగములో నొక ముఖ్యభాగమనీ, అతనియెడ ప్రభుత్వోద్యోగులు అమర్యాదగా ప్రవర్తించినచో శాలక్రమేణా గ్రామాలలో ప్రభుత్వాధికారము దెబ్బతింటుందని గమనించవలెను. పరిపాలనా యంత్రంలో గ్రామోద్యోగులకు గూడ ప్రముఖ స్థానమున్నదనే విషయం ప్రజలు, గ్రామోద్యోగులు గ్రహించే రీతిని గ్రామోద్యోగులఎడల ప్రవర్తించవలసిన ఆవశ్యకతను ఉద్యోగులు గ్రహించవలెనని ప్రభుత్వం కోరుచున్నది."

హైద్రాబాద్ ప్రభుత్వమిట్టి ఉత్తర్వులు జారీచేయాలని కలలో నైనా ఆలోచించలేదు. గ్రామోద్యోగులపట్ల ప్రభుత్వాధికారుల ప్రవర్తన యెంతనీచముగానుండునో యెరుగనివారు లేరు. ఇట్టి ప్రవర్తననుచూచి గ్రామాలలో నివసించే అసల్దార్లుగూడ గుమాస్తాలను నియమించే ఆచారమేర్పడినది. పటేల్ పట్వారీగిరీలు ప్రభుత్వాధికారుల "గులామ్‌గిరీ" లని మేమింతకుపూర్వము చెప్పినమాటలు యదార్థములు. మద్రాసు ప్రభుత్వ ప్రకటనలో సూచింపబడినట్లు గ్రామోద్యోగులుగూడ ప్రభుత్వఉద్యోగులేనని, ప్రభుత్వముగుర్తించి వారికి, ప్రభుత్వోద్యోగులకు లభించే అన్ని సౌకర్యాలు కలిగించి తేతప్ప ప్రస్తుత పరిస్థితి మారజాలదు. ప్రభుత్వ చప్రాసీలకుగూడ భయపడి వారు గ్రామాలకువచ్చినచో కోళ్ళు, గ్రుడ్లు సరఫరాచేయక తప్పని గ్రామోద్యోగి గ్రామాలలో ప్రభుత్వ యంత్రాన్ని నడుపగలరు? దీనిపై యీ ఉద్యోగాలను రద్దుపరచెదమని మాటిమాటికి బెదిరింపులు!

ఇట్టిపరిస్థితి యేర్పడుటకు కారకులు కొంతవరకు గ్రామోద్యోగులేనని చెప్పవలెను. వారిలో ఐక్యతలేదు; సంఘటన లేదు. ప్రతి తాలూకాలో గ్రామోద్యోగుల సంఘాలేర్పడి ఐక్యతతో తమ హక్కులను కాపాడుకొనవచ్చును. ముక్కుమీద ఈగవాలితే "బర్తరఫ్" అనే రోజులుండవు. ప్రభుత్వాధికారులకు "నర్బరాహీ" చేసే అవసరముండదు. ఇవి తప్పినచో గ్రామోద్యోగులు న్యాయబద్ధముగా యితర ప్రభుత్వోద్యోగులవలె పనిచేయవచ్చును. ప్రతివర్గానికి చెందినవారు సంఘటితమగుచున్న యీ రోజుల్లో గ్రామోద్యోగులు వెనుకబడియున్నచో వారు మరీ హీనదశలో బడెదరు. ఇతర ప్రభుత్వోద్యోగులవలె వారు కనీసవేతనాన్ని యేల కోరరాదు? చాలీ చాలని వేతనములో జీవితము గడుపజాలక యితర ఆదాయాలవైపు ఆసక్తికనుబరచి విమర్శలకు గురికానేల? ప్రతి తాలూకాలో గ్రామోద్యోగుల సంఘాలేర్పడి, కేంద్ర సంఘమొకటి యేర్పడినచో గ్రామోద్యోగులను ప్రభుత్వమువారు చులకనగా చూడజాలరు. తమ హక్కులకు కాపాడు కొనుటకై ప్రయత్నించని వారికి జీవించే హక్కుండదు.

హరిజనులకు సదుపాయాలు

సాంఘిక సేవామంత్రి శంకరదేవ్ ప్రసంగం

హైదరాబాద్, జూన్ 25

సాంఘిక సేవామంత్రి శ్రీ శంకరదేవ్ నల్లగొండ పర్యటనలోఉన్నారు. ఆయన నిన్న శుక్రవారం సాయింత్రం నల్లగొండలో కాంగ్రెసు కార్యకర్తలు, దళిత జాతీయ సంఘ సేవకులు, కలెక్టరు, స్థానిక అధికారులు స్వాగతం యిచ్చారు. ఆ యవసరంలో ప్రత్యేక బుర్రకథా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

హరిజనుల సభలో ఉపన్యసిస్తూ మహాత్మాజీ సిద్ధాంతాల అడుగజాడలలో నడువాలని ఉద్బోధించారు. ఆయన యింకా యిలా అన్నారు:

"మీకు విద్యాసౌకర్యాలు కలుగుచున్నవి. భూమిని పొందుతున్నారు, గృహనిర్మాణానికి స్థలాలను గ్రహిస్తున్నారు, ప్రభుత్వ కార్యాలయాలకు మీకు ప్రత్యేకంగా సదుపాయాలుంటాయి, మీకు విద్యాబోధ చేయడానికి ప్రత్యేక పాఠశాలలు తెరుస్తున్నారు. యిప్పటికీ ప్రభుత్వం మీ సదుపాయాలవిషయం చెవిటిగా ఉందని మీరనుకొంటారా? అలా చెబితే మీరు బంగారు గుడ్లుపెట్టే బాతును చంపుకున్నట్లే అవుతుంది. ఒక్కప్పుడు మిమ్మల్ని చూసేవారు లేకపోయారు. కాని యిప్పుడు మంత్రులు, యితర ఉద్యోగులు మీసేవ చేయడానికి ఖుషీ చేస్తున్నారు. ఈ పరిస్థితులలో ఆమనిషి ఏమి చెప్పారో అనే విషయం మీరు పట్టించుకోనకూడదు. నేను మీకువలె జన్మించి పెరిగియున్నందున మీకష్టాలు నాకు బాగా తెలుసు. అందువలన మీరు నాపై నమ్మకం కలిగిఉండాలి.

మంత్రిగారు తానుపరిగా చెప్పిందీ, శేషాద్రి తెలంగాణాలో పడడానికి కొందరి వ్యక్తులను అడిగి చూచారు. అప్పుడు హరిజనులందరూ ఏకకంఠంతో తాము మంత్రిగారొక్కరినే నమ్ముచున్నామని కుర్రెయిరీ కాదని చెప్పారు.

రివెన్యూ విధానం మార్చాలి

సోషలిస్టు నాయకులు చుండి, బిడప్‌గారల ప్రకటన

హైదరాబాదు, జూన్ 24

హిందీకిసాన్ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. బిడప్ రామన్నపేటలో త్యాంపుపేసిన సోషలిస్టునాయకుడు శ్రీ చుండి జగన్నాథంగారల సమిష్టిప్రకటనయిలా తెలుపుచున్నది. "ప్రతి తహసీలు ఆఫీసులోను ఒకసేల్ కారును అదనంగా నియమించి కౌలుదార్లవిషయం చూస్తుంటారని వారు తెలుస్తున్నది. కౌలుదారీ వ్యవసాయ భూమిశాసనం 45వ సెక్షన్‌లను అనుసరించడంతో మామూలుగా కౌలుదార్లను తొలగించడానికి ఆటంకంగా ఉంటుంది. ఈ ఉద్యమం తప్పకుండా సహకారిగా ఉంటుంది.

కౌలుదార్ల విషయాలపై తహసిల్దార్లకు సలహా యివ్వడానికి ఏర్పాటయిన అవధికాలసంఘాల వలన కౌలుదార్లు చాలా భయపడుచున్నారు. ఈ అవధికార్లు పట్టాదార్లు అయినందున తమ సలహాలలో ప్రజలకు లాభానికంటె ఎక్కువనష్టాన్నే కలిగిస్తారు. ప్రభుత్వంవారు ఈ పరిస్థితిని మార్చడం అవసరం. ఈ విషయంలో రివెన్యూమంత్రికి ఒక నివేదిక త్వరలో సమర్పింపబడుతుంది.

కొరియాకు పాకిస్తాన్ పరిశీలకులు

కరాచి, జూన్ 24

కొరియా యుద్ధవైదీల శిబిరాల పరిశీలించడానికి అమెరికా పంపినఆహ్వానం పాకిస్థాన్‌చే అంగీకరింపబడినది. మేజర్ జనరల్ మహమ్మద్ యూసుఫ్ బ్రిగేడియర్ జనరల్ పర్ఫరాజ్ పాకిస్థాన్ పరిశీలకులుగా కోరేదీపులకు పంపబడుతారు.

కాశ్మీర్‌లో సంస్కరణలు

రాజరికంరద్దు, భూసంస్కరణలగూర్చి షేక్ అబ్దుల్లా వివరణ

శ్రీనగర్, జూన్ 24

కాశ్మీర్ రేడియోనుండి నేటిరాత్రి ఈద్ సందేశాన్నిస్తూ కాశ్మీర్‌ప్రధాని షేక్‌అబ్దుల్లా సంస్థానపు మూడు ప్రధాన సమస్యలగూర్చి పేర్కొన్నాడు.

"కాశ్మీర్‌లో భూసంస్కరణలు, సంస్థానపతాకం, రాజరికం భవిష్యత్తు నేడు ప్రధాన సమస్యలుగా ఉన్నవి. ఇవి సంస్థానవర్గాలనే కాక ఇతరులను గూడా ఆకర్షిస్తున్నవి. మతపాక్షిక, అభివృద్ధి నిరోధకశక్తులు వీటినిగూర్చి చాలా దుష్ప్రచారాన్ని చేసినవి, చేస్తున్నవిగూడా. వీటినిగూర్చి ఎట్టి ప్రచారం జరిగినా న్యాయాన్ని కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాల అనుసరించి నిర్ధేశించుకొంటాం. మన్నేవాడికి వాస్తవంగా క్రమపడేవానికి భూమిపై హక్కుండుటయే న్యాయమేమ. భూస్వాములకుగూడా కొంత భూమిని స్వంత అవసరాలకు ఉంచుకొనడానికి ప్రభుత్వం అనుమతిస్తున్నది. సంస్థాన పతాకంతోపాటు భారత జాతీయ పతాకం యథాప్రాప్తంగలదనే గౌరవింపబడుతుంది. అన్నే షేక్‌అబ్దుల్లా అన్నారు.

భూస్వాములకు నష్టపరిహారంఇచ్చే విషయమై మాట్లాడుతూ, భూములు వారు అక్రమంగా ఆక్రమించుకొన్నవే కావున వారికి నష్టపరిహారం ఇవ్వడం తగదని అన్నారు షేక్‌అబ్దుల్లా. సంస్థాన పతాకంవల్ల యూనియన్ పతాకానికి ఎట్టి అగౌరవం వాటిల్లబోదని సూచించారు.

కాశ్మీర్ రాజకీయాన్ని ప్రస్తావిస్తూ భారత నాయకులు రాజ్యాంగపరిషత్తు నిర్ణయాన్ని హృదయ పూర్వకంగాఆమోదించారని అన్నారు. కాశ్మీర్‌లో రాజరికం అంతంచేయబడితే జాయిదాదాద్ నిజాం, మిగతాసంస్థానాధీశులు ఎందుకు తొలగింపబడరాదని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారిని తొలగించేవిషయంలో మాకెట్టి అభ్యంతరంలేదు. కాశ్మీర్‌కు హరిసింగ్‌కుమారుగా మీర్ ఉస్మాన్ అలీఖాన్ రాజ అయినా అతన్ని తొలగించిపేసేవారమే. పరిషత్తుయొక్క ఈ నిర్ణయం మతప్రాతిపదికపైమాత్రం జరిగిందికాదనగుర్తించుకోవాలి అని కోరారు.

బి. జి. ఖేర్

బొంబాయి, జూన్ 24

ఇంగ్లాండునకు ప్రతినిధిగా వచ్చిన ఇండియా హైకమీషనర్ బి. జి. ఖేర్ నేడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. కె. పాటిల్ తమ గౌరవార్థమై ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా స్వయంగానే కామన్‌వెల్తు సభ్యత్వాన్ని వరించిందనిభారతదేశాన్ని తాను పదవివిశ్రమించుటం విచారింపదగినదని అభిప్రాయపడినారు. నేడు దేశం అన్నిరంగాలలో అభివృద్ధి పొందడానికై కృషిచేస్తున్నదని ఈ ప్రయత్నం విజయమందాలని కాంక్షించారు. లండన్‌లో ఇండియా హైకమీషనర్‌గా బి. జి. ఖేర్‌ను ఎన్నుకొని ప్రధానిగారు సముచిత నిర్ణయాన్ని తీసుకొన్నారనిపిరిహాయాంలో ఉభయ ప్రభుత్వాల సంబంధాలు ఇంకా దృఢతరం కాగలవని మిస్టర్ పాటిల్ ఆహ్వానించారు వీరి నియామకాన్ని.

ఇండియానుండి పాకిస్థాన్‌కు గోధుమ

కొత్తఢిల్లీ జూన్ 23

బార్టర్‌పద్ధతిపై పాకిస్థాన్‌కు గోధుమలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. ఇండియా కప్లయిచేసే గోధుమలకు యూరుగా పాకిస్థాన్ బియ్యాన్ని ఇవ్వగలదని తెలుస్తున్నది ఈ సందర్భంలో ఉభయప్రభుత్వాధికారుల మధ్య ఒక ఒడంబడికనాలుగు రోజుల సంప్రదింపుల తరువాత కుదిరింది.

గ్రామాధికారులు

మద్రాస్, జూన్ 23

గ్రామాధికారులవల్ల సరిగా ప్రవర్తించాలని. వారి ప్రాధాన్యాన్ని వివరిస్తూ మద్రాస్‌ప్రభుత్వం ఒకసర్క్యులర్‌ను జారీచేసింది.

అందు ప్రభుత్వ యంత్రాంగానికి వారి అతి ప్రధానమైన వారని ప్రభుత్వవ్యవస్థ సక్రమంగా నడవాలంటే వారిపట్ల సరిగా ప్రవర్తించడం అవసరమని సూచింపబడింది.

అల్విన్ మెటల్ వర్క్స్

మూసివేతకూడదని వర్కర్స్ యూనియన్ల అభ్యర్థన

హైద్రాబాద్, జూన్ 24

23 పనివారల సంఘాల ప్రధాన కార్యవర్గుల సమిష్టిపక్షం చేశంగాంతా నగరంలో ఆదివారంనాడు జరిగింది. దీనికి ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహించారు. ఇందులోఅల్విన్ మెటల్ వర్క్స్ ఫ్యాక్టరీ మూసివేత విషయమై చర్చించారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు అక్బర్ హుస్సేన్, కె. వెంకటయ్య, జి. సంజీవరెడ్డి, ఎ. హామీద్, ఎ. గఫూర్‌ఖాన్, మెయిజ్ సిద్దిక్వి మున్నగు వారలుపన్యసించారు.

మేనేజిమెంటువారు మెటల్ వర్క్స్‌ను మూసివేయడానికి స్వతిరేకత తెలుపుచు ఒక తీర్మానంచేశారు.

ఆ వర్క్స్‌ను తాళాలు వేయడం న్యాయసమ్మతంగాదని. హైద్రాబాదు ప్రభుత్వం తక్షణచర్య గైకొంటుందని, తాము ఆశిస్తున్నామని చెప్పారు. మేనేజిమెంటుపై తగినచర్య గైకొనవలసిందని కార్మిక మంత్రిని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

విద్యావ్యాప్తికై సోషలిస్టు నాయకుల కృషి

హైద్రాబాద్, జూన్ 24

సోషలిస్టు నాయకుడు శ్రీ చుండి జగన్నాథంగారు, మరిద్దరు సోషలిస్టు ప్రముఖులు, శ్రీ యుతులు ఆర్. వి. బిడప్, పి. విశ్వనాథం గారలతో కలసి నిన్న విద్యాశాఖామంత్రి శ్రీ పూల్‌చంద్ గాంధీ గారిని కలుసుకొని నల్లగొండజిల్లా రామన్నపేటతాలూకాలో బాలబాలికల విద్యా పరిస్థితిని నివేదించారు.

మంత్రిగారు చాల శ్రద్ధగా మాట భూతితో విని సంస్థానంలో అవిద్యను నిర్మూలించడానికి తన సహకారాన్ని వాగ్దానంచేశారు. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసయిటీ సూచనలపై తెలంగాణాలో ఒక విద్యా సంస్థను నిర్వరచడానికి సోషలిస్టు ప్రతినిధులకు మంత్రిగారు సలహా యిచ్చారు.

తాము ఆంధ్ర సారస్వత పరిషత్ వారిని, తదితర విద్యావేత్తలను కలుసుకొని ఈ ఉద్యమవిషయమై శ్రద్ధతీసుకొంటున్నామని సోషలిస్టు నాయకులు చెప్పారు.

కాంగ్రెసు కమిటీ సమావేశం

హైద్రాబాద్, జూన్ 24

హైద్రాబాద్ జిల్లా కాంగ్రెసు పునఃనిర్మిత కార్యవర్గం కమిటీ అధ్యక్షుడు పండిట్ పరేంద్రజీ అధ్యక్షతతో నిన్న ప్రథమ సమావేశాన్ని జరిపింది- ఆ సమావేశం హైద్రాబాద్ ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను చర్చించారు.

ప్రాథమిక సభ్యత్వాన్ని చేర్పించడానికి ఒక ఉపసంఘాన్ని ఆహార ధాన్యాల ధరల విషయం పరిశీలించి తమ నివేదికలను కమిటీకి సమర్పించడానికి మరొక ఉపసంఘాన్ని ఏర్పరిచారు.

బొంబాయిలో వైద్య సౌకర్యం

వర్కర్లకు ఉచితంగా చేయడానికి బడ్జెటులో ఏర్పాటు

బొంబాయి, జూన్ 24

ఫ్యాక్టరీ వర్కర్లకు వైద్య సదుపాయాలు చేయడానికి బొంబాయిప్రభుత్వం ప్రస్తుత బడ్జెటులో రెండున్నర లక్షల రూపాయలను కేటాయించింది. ఈ ఖర్చు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ప్రణాళికప్రకారం ఎనుబదొకటవ సంవత్సరం ప్రారంభంనుండి ఆరంభమౌతుందని యు. పి. ఐ. విలేఖరి గ్రహించాడు.

ఇన్సూరు చేయబడిన వ్యక్తులకు సౌకర్యాలకొరకు ఉచితమందులు, ఉచితంగా వైద్యపరీక్షలు రాష్ట్ర ప్రభుత్వపు ఖర్చుతో జరుపబడుతాయి.

కమ్యూనిస్టు చైనా స్థితిగతులు

'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక సంపాదకుడు ఫ్రాంక్ మోరెస్ వివరణ

పీకింగ్‌లోని లిఁగువా విశ్వవిద్యాలయం ఆవరణలోనడుస్తూ ఒక రోజున నా చైనా విద్యార్థి మిత్రుని యిలా అడిగాను:

మీదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మీ పాఠ్య క్రమంలో మార్పులేమైనా వచ్చినయా?

మారాయని అతడు చెప్పాడు. ఇంతకుపూర్వం అమల్లోవున్న పాఠ్యక్రమాలు పురాతనకాలపు నాటివా అని నేనడగ్గా ఆ మిత్రుడిలా అన్నాడు:

సాంస్కృతికంగా చైనాను అమెరికాకు బానిసగాచేసే పుస్తకాలు ఇంతకుపూర్వం పాఠశాలల్లో వుండేవి.

ఆవిద్యార్థి చాలా శెలివిగలవాడు. నేనుకముందు లాలోచించకుండా పైవిధంగా అతడన్నప్పటికీ, అతని ఆశకంమాత్రం స్పష్టంగా నాకు కనిపించింది.

అటుతరువాత మేము పీకింగ్ విశ్వవిద్యాలయం సందర్శించడం జరిగింది. విద్యార్థి సంఘాధ్యక్షుడికి దుభాషిగా పనిచేసిన ఒక తెలివిగల యువకుడు ఆవిశ్వవిద్యాలయమంతా మాకు చూపించాడు. దురాక్రమణ దారులు, అమెరికా సామ్రాజ్యవాదులు, చైనా ప్రజలు శాంతి కాముకులు, స్వేచ్ఛాప్రియులు, అభ్యుదయ విరోధకరమైన ఫాసిస్టు చాంగ్‌కైషేక్ పంపాలన అశ్లీ పదాలు అతని నోటిదెంట జుల్లి జుంచి నీళ్ళ ప్రాయంగా వచ్చాయి.

ప్రపంచంలోని ఇతర దేశాలలో వలెనే చైనాలోనికి కమ్యూనిస్టులుకూడా యువకులను, పిల్లలను తమ శిక్షణలోకి తీసుకొంటూంటారు. మేము అక్కడ అయిదువారాలపాటున్నాం. కమ్యూనిస్టుపిల్లలు ప్రతిరోజూ పూలేగింపులు జరుపుతూండడం దాదాపు ప్రతిరోజూ మేము చూచాం. కమ్యూనిస్టు చైనాలోని పెద్దపెద్ద నగరాలలోను, చిన్నచిన్న పట్టణాలలోను ఇటువంటి పర్యవేక్షధారమైన విషయాలే. ఏదో సందర్భవశాత్తూ మేము వెళ్ళిన చిన్న గ్రామాలలోకూడా ఇటువంటి పూలేగింపులను మేము చూచాం.

నర్సరీ పాఠశాలలో రెండేండ్ల వయస్కులకు కూడా ఈ కమ్యూనిస్టు భక్తిని నూరిపోస్తారు. షాంగ్‌హాయిలోని నర్సరీ పాఠశాలలో మేము సంగతి తెలుసుకొన్నాం. ఆ పసికందుల మెడలలో మిస్టర్ మావో, మిస్టర్ స్టాలిన్‌లబొమ్మలున్నాయి. తమయెడ విధేయత, తమతో ఏకీభవించనివారిని ద్వేషించడం ఈ రెండు కమ్యూనిస్టు సిద్ధాంతాలు. మేము ముక్డెన్‌లో వుండగా ఒక ఆదివారంప్రొద్దున బాలురతోరేగింపు ఒకటి చూచాను.

వారు ఎక్కడికిఅల్లా వెడుతున్నారు? అని నాతోవున్న దుభాషీని ప్రశ్నించాను.

బాలులందరూ సరదాగా సభకో జరాగానికి వెడుతున్నారని అతడు సమాధానం చెప్పాడు.

మంచూరియాలోని ఒకగ్రామంలో 3 సంవత్సరాలవయస్సుగల బాలబాలికలు మావోనుగురించి, స్టాలిన్‌గురించి పాటలు పాడారు.

ముక్డెన్‌లోగల ఉత్తరచైనా వైద్య విశ్వవిద్యాలయాధ్యక్షుడు నాతో మాటాడుతూ తానా వైద్యంమీ చదువుకోలేదనీ, తానొక విప్లవ వీరుడనని చెప్పాడు. నవచైనాలో విద్యాశాఖను నిర్వహించేవారికి పాండిత్య ప్రతిభతో నిమిత్తంలేదు. రాజకీయఅర్హతలుంటే చాలు.

వైద్య విశ్వవిద్యాలయం యొక్క ప్రధానలక్ష్యం విద్యార్థులకు విప్లవాత్మక కమ్యూనిస్టు సిద్ధాంతాలను బోధించడమేనని ఆ విశ్వవిద్యాలయాధ్యక్షుడు ఒక ప్రసంగంలో చెప్పేటప్పుడు నేను ఆశ్చర్యపోయాను.

కమ్యూనిస్టు చైనాలో లంజగొండితనం, అవినీతి నిర్మూలించడానికి ఒక క్రొత్త ఉద్యమం ప్రారంభించారు. అది విద్యారంగంలోకికూడా పాకింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు వినోదయాత్రలకువెళ్ళడం, అక్కడ ఖర్చులు జరపడంతోనే అది పూర్తిఅవుతున్నది.

వ్యాపారులు వ్రాయడానికి అభ్యుదయాన్ని నిరోధించే విషయాలు తీసుకొన్నందుకు ఒక విదేశ లెక్చరరును శిక్షించారు.

బూర్గుల రామకృష్ణారావుగారు

ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. నిన్న గాంధీభవన్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సమావేశంలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల వాగ్దానభంగం

సమితి ప్రతినిధి వెల్లడి

పాలకుర్తి, జూన్ [illegible]

కమ్యూనిస్టులు ఉత్తర కొరియాలోని ఐదు యుద్ధఖైదీల శిబిరాలలోని తమ ఖైదీలకు ప్రాణహాని కలిగిస్తున్నారని ఐక్యరాజ్యసమితి సైన్యాధ్యక్షులు ఆరోపిస్తున్నారు.

సమితి విమానాలు శత్రు సైనిక కేంద్రాలపైఅనుదినంవర్షించి దాడులలో వైమానికులు స్పష్టంగా గుర్తించడానికి, వీలైన గుర్తులను యుద్ధ ఖైదీల శిబిరాలపై ఏర్పాటు చేయడానికి కమ్యూనిస్టులు వ్యయంగా అంగీకరించి కూడా, ఆ పని చెయ్యలేదని యుద్ధ విరమణ సమాలోచనలలో సమితి ప్రముఖ ప్రతినిధిఅయిన మేజర్ జెనరల్ విలియం. కె. హారిసన్ ఒక ఆరోపణ చేశారు.

కమ్యూనిస్టులు చెపుతూన్న పదకొండు యుద్ధఖైదీల శిబిరాల లోను ఐదండేపై వారు వివిధమయిన గుర్తులు ఏర్పాటు చేయలేదని, తమ వైమానిక పరిశీలనలవల్ల తెలిసినదని హారిసన్ అన్నారు.

వైమానికులు సులభంగా గ్రహించడానికి వీలైన అట్టి గుర్తులు ఏర్పాటు చేస్తామని, కడచిన జనవరిలో కమ్యూనిస్టు సేనాపతులు మాట ఇచ్చారు

పైగా కమ్యూనిస్టులు ఉన్న పదకొండు శిబిరాలలో రెండు, ఆరు, తొమ్మిది, పది, పదకొండు శిబిరాలు కమ్యూనిస్టులు చెప్పిన స్థానాలలోఉన్న నిదర్శనాలు ఏమీ కనిపించడంలేదని, ఈ చర్యలన్నిటికీ ఉత్తర కొరియా, చైనా కమ్యూనిస్టు సేనలు అంతర్జాతీయ శాసనానుసారం బాధ్యత వహించవలసి ఉంటుందనీ కూడా హారిసన్ కమ్యూనిస్టు సేనాపతులను హెచ్చరించారు.

కమ్యూనిస్టు రాయబార వర్గంతో 35 నిముషాలసేపు చర్చించిన మీదట హారిసన్ ఈ హెచ్చరికను వారికి అందించారు. యుద్ధ ఖైదీలను బలవంతంగా కమ్యూనిస్టులకు అప్పగించడానికి సమితి ఎంతమాత్రం అంగీకరించకపోగా కూడా తీయక ఈ చర్చల సందర్భంలో విశదీకరించారు.

చేనేత కార్మికులకు సహాయం

మద్రాసు, జూన్ 24

నిరుద్యోగులగు చేనేత కార్మికులకు మద్రాసుప్రభుత్వం కొంతసౌకర్యాన్ని కలిగింపదలచింది. ప్రభుత్వం ఈ సందర్భంలో ఒక ప్రశంసికను సిద్ధంచేసి సేలమ్, తిరుచినాపల్లి, కడప, చిత్తూరు, కోయంబత్తూరు, తిరునెల్లి, చెంగల్పట్టు, కర్నూలు, మలబార్, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపూర్, ఉత్తర ఆర్కాట్, బళ్ళారి, రామ్నాడుజిల్లాలలో అమలుపరచదలుస్తున్నది.

ఈ జిల్లాలలోని చేనేత కార్మికులు ముఖ్యంగా నిరుద్యోగంలో ఉన్నవారు. ప్రస్తుతపు చేనేతసహకారసంఘాలలో చేర్చబడి పని కల్పించబడుతారు. వీరి నిమిత్తమై ఒక్కొక్కరికి 25 రూపాయల చొప్పున ప్రభుత్వం డబ్బు యిచ్చి అతనికిచ్చే భృతిమండి క్రమం ఆమొత్తాన్ని రాగా బట్టుకోవలదు. ఈ స్కీము ఒక్క మూడు నెలలకు మాత్రమే అమలులో ఉంటుంది.

కాబుల్‌వద్ద పాక్ పైలెట్ అరెస్టు

కాబుల్, జూన్ 24

జూన్ 10వ తేదీన కాబుల్‌కుమీదుగా వస్తూ దిగిన పాకిస్థాన్ ఏయిర్‌ఫోర్స్ విమానపు పైలెట్‌ను తక్షణమే విడుదల చేయవలసిందిగా అఫ్గానిస్థాన్ ప్రభుత్వానికి పాక్ ప్రభుత్వం చేసుకొన్న విన్నపం తోసిపుచ్చబడింది. విమానం క్రింద అగగానే పైలట్ కంటనే అరెస్టుచేయబడి నిర్బంధంలోకి తీసుకోబడినాడు. ఈ పైలెట్ పెషావర్ వద్దగల రైసాల్‌పూర్‌లో తమ విమానం బయలుదేరిందని, తోడుతప్పడం వలన తాను అఫ్గానిస్థాన్ భూభాగంలో దిగవలసి వచ్చిందని చెప్ప

ఆరోగ్యమునకై వివేకముగా తినండి

మనము ఎంత తింటామోకాకుండ మనము ఏమి తింటామోకూడ ముఖ్యము. సరియైన ఆహారమును మనము తీసుకొనేటట్లు మనము చూడవలెను. అంటే మన ప్రతిదినపు ఆహారములో ఆహార పదార్థములు ఐదును ఉండవలెను:



1. **విటమినులు** పండ్లు మరియు పండబడనటువంటియు, పండబడినటువంటియునైన కూరగాయలలోను, కాలెయములోను ఉండును. ముఖ్యముగా పరిశుద్ధ రక్తమునకును, రోగములను తరిమివేయుటకును ఇవి కావలయును

ప్రోటీన్లు పాలు, గ్రుడ్లు, మాంసము, పప్పులు, చేపలు, గింజలు (బాదాము మొదలైనవి) మరియు గోడులలో నుండును. ఇవి కండరములకు మరియు టిష్యూలను తిరిగి నిర్మించుటకు కావలయును.



లోహాలు పాలు, గుడ్లు, చీస్ (జున్ను), చేపలు, గింజలు మరియు ఐచ్ఛలకూరలలో నుండును. మీ ఎముకలు, దంతములు, రక్తము మరియు పిల్లల పెరుగుదలకు ఇవి కావలయును.



కార్బోహైడ్రేట్లు దాన్యాదులన్నింటిలోను, బంగాళాదుంపలు, అరటిపండ్లు మరియు పంచదారలో నుండును. ఇవి శరీరమునకు "వేడిమి" నిచ్చును.



5. **క్రొవ్వుపదార్థములు** జంతుక్రొవ్వు, శాకనూనెలు మరియు శాక క్రొవ్వుపదార్థములు, గింజలు, వెన్న మరియు నెయ్యిలోనుండును. నిలబడు ప్రతిదిన శక్తికి ఇవి కావలయును.

ఎన్నుకొనుటకు నిజముగా మంచి క్రొవ్వుపదార్థము ఏదంటే అది డాల్డా. అన్నివిధములైన వంటలకు అది తగినదివంటిది, ఆరోగ్యకరమైనది, వారుటకు అనుకూలమైనది మరియు అది సీలుచేయబడిన డబ్బాలో మిక్కిలి శుభ్రముగాను, క్రొత్తగాను మిమ్ములను చేరును.

మీ బడువును ఎట్లు తగ్గించుట లేక హెచ్చించుట? ఉచిత సలహాకొరకు ఇవ్వాళ్ళే—లేక ఏ రోజైనను ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్ట్ ఆఫీస్ బాక్సు నంబరు 353, బొంబాయి 1



శక్తికై డాల్డాలో వండండి

నిజమైన ఆహారములో మీరు కావలసిన క్రొవ్వుపదార్థమును ఇచ్చును.

HVM. 178-X92 TL

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి

పక్షిరాజా వారి

'కాంచన'

(తెలుగు)

తారాగణము:- లలిత, పద్మిని, రామస్వామి, దొరస్వామి, దొరైరాజ్, రామశర్మ, కుమారి, ఋమేంద్రమణి, నంబియార్, శాంతన లక్ష్మి.

రాజేశ్వర్ సాగర్
సికింద్రాబాదు, హైదరాబాదు,
ఫోన్ నెం. 7144. ఫోన్ నెం. 4160.

ఆటలు సమయములు మామూలే.

[చమ్రియా రిలీజ్]

4 వ సమష్టి వారం

యువా వారి

'టింగ్‌రంగ'

(తెలుగు)

తారాగణము:- యస్. వరలక్ష్మి, శ్రీరామమూర్తి,

చిత్రాలో సికింద్రాబాదు

ఆటలు సమయములు మామూలే.

నేటి రాత్రి నేటి రాత్రి

భగవాన్ ఆర్ట్సు వారి

'అల్‌బేల'

తారలు:- గీతాబాలి, భగవాన్ నటిస్తున్నారు.

మినర్వా టాకీస్

ఫోన్: 7419. సికింద్రాబాదు.

ఆట సమయములు మామూలే-

గ్రామ వార్తలు

ప్రత్యేక పరీక్షా కేంద్ర స్థాపన

ఖమ్మం, జూన్ 25

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రత్యేక పరీక్షకు యిచ్చుట ఒక కేంద్రం స్థాపించబడింది. బాలికా పాఠశాల, హిందీ ప్రచార సభ కార్యాలయములలో క్రమంగా తరగతులు ఏర్పాటుపుతవి.

ఖమ్మం మునిసిపాలిటీ అధ్యక్షులు ఎవరు?

ఖమ్మం, జూన్ 25

మునిసిపాలిటీ ఎన్నికలలో నలుగురు కాంగ్రెసువారు 7 మంది కమ్యూనిస్టులు 2 ప్రజాపార్టీ 1 సోషలిస్టు 1 స్వతంత్ర అభ్యర్థి గెలిచినారు. మరి 7 మంది పరిభత్వంచే నియామకంచేయబడుతారు. ఇట్టి పరిస్థితిలో కాంగ్రెసు వారు మెజారిటీలోవున్నారా? కమ్యూనిస్టులు మెజారిటీతోవుంటారా? అనేది నిర్ణయంకాలేదు. కొందరు కొలిపాక వారు ఛైర్మన్ అవుతారనీ, కొందరు డాక్టర్ ఉపేంద్రరావుగారు అవుతారనీ అనుకుంటున్నారు. వీరిద్దరికీ సరియైన మెజారిటీ లేకపోవటం గుర్తించుకొని స్వతంత్ర అభ్యర్థి తనకుకన్నుంచేమో చాన్సు అనుకుంటూ వున్నాడు. ఏది ఎట్లాఉన్నా శ్రీ గెల్లాకేశవరావు గారినిచేస్తే మేమంతా ఏకీభవిస్తాము అని స్వతంత్రుల, సోషలిస్టులు అంటున్నారు. ఎట్లాజరుగుతుందో చూడాల్సివున్నది.

ఇల్లు కూలగా ఒక స్త్రీ మరణం

నిర్మల్, జూన్ 24

చించోలి గ్రామంలో జూన్ 18 వ తేదీన ఒకయిల్లు కూలిపోవడం వలన ఒక చాకలిపడుచు మరణించింది. ఎడతెరిపి వర్షం కురువడం వలన ఆరోజున ఈ స్త్రీ ఆశ్రయముకొరకు ఒకయింటికి వెళ్ళగా పిడుగుపాటుకు ఆయిల్లుకూలిపోయి ఆస్త్రీ ప్రాణాన్ని తీసింది.

మంచిర్యాలలో నీటి ఎద్దడి

మంచిర్యాల, జూన్ 25

ఈ గ్రామంలో పది, పన్నెండు వేలమంది నివసిస్తారు. ఈగ్రామంలో ప్రతిసంవత్సరం నీటికరువు వుండును. కాని ఈసంవత్సరం అట్టికరువు తీవ్రమైనది. నీళ్ళదొరకటం చాలా దుర్లభంగా వున్నది. ఒక టాకీ 0-12 0 అణాలు అమ్ముతున్నారు. శ్రీ తహశీల్‌దార్ గారితో మొరపెట్టుకుంటే నల్లాలు ఇకరాగలవని, తొందరపడకండని చెప్పుతారు. ప్రతిసంవత్సరంసోషలిస్టు పార్టీవారు చెరువులో త్రవ్వించే బావులను కూడా వద్దని ఈ యేడు ఆపించినారు. నల్లావస్తుంది గదా అనే నమ్మకంపై పార్టీవారు పోతే ఏర్పాట్లు చేయలేదు. కావున ప్రభుత్వం వారు శ్రద్ధతీసుకొని అతి త్వరగా భావులు త్రవ్వించి సహాయపడుదురని మనవి. తరువాత నల్లాల ఏర్పాటుకూడా జరిపించాలని కోరుతున్నాము.

నిర్బంధంగా చందాల వసూళ్ళు

రామాయంపేట, జూన్ 26

మెదక్ తాలూకా రామాయంపేట గ్రామములో కొందరు పెద్దలు సమకూడి పాఠశాలను అభివృద్ధిలోనికి తెత్తుమని బలవంతంగా కొందరు అమాయకులను మోసపుచ్చి, భయపెట్టి చందాలు ప్రోగుచేసినట్లున్నూ, వారు కోరినట్లు చందాలు యివ్వనివారిని నానాబాధలు పెట్టుచు వారియొద్దనుండి అధిక మొత్తము వసూలు చేయుచున్నారు. ఈవిషయము ప్రభుత్వోద్యోగులు తెలిసియు మిన్నకుండుటతోద నీయమని స్థానికులు తెలుపుచున్నారు. గనుక ఇట్టి బలవంతపు వసూళ్ళను ఆపుజేసి గుండాచర్యలనుండి ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వము నకు కలదని శనుచర్య చెంతనే తీసుకొనవలసిందిగా గ్రామస్తులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

కమ్యూనిస్టు సాక నారాయణ అరెస్టు

హయిదరాబాద్, జూన్ 24

దేవరుప్పలకు చెందిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పాక నారాయణను జూన్ 19 వ తేదీన జనగామలో అరెస్టు చేయబడినాడని, ఇంతవరకు యే మేజిస్ట్రేట్ ముందూ హాజరపరుచబడలేదని హయిదరాబాద్ కమ్యూనిస్టుపార్టీ వారి "న్యూస్ బులిటిన్" ప్రకటించింది.

ఖమ్మం కన్నులాగ మన బాగుచేయించాలె!

ఖమ్మం, జూన్ 25

ఖమ్మంమెట్టులో నున్నీగుమండి త్రవ్వబడిన కట్టు కాలువకింద దాదాపు 500 ఎకరములు సాగుతవుతూవుండేది. ఇది చాలా వంకలు తిరిగివున్న కారణంగానూ, మెరకవేసి పోయివున్న కారణంగానూ, నీరు సరీగా ప్రవహించక ప్రస్తుతం 400 ఎకరములు మాత్రం సేద్యం అవుతూవున్నది. అందుకు గూడా చాలినంతనీరు లేకపోవుటగమనించి, రైతులు కాలవపూడిక తీయించి బాగుచేయించవలసిందిగా ఎన్ని దరఖాస్తులు పెట్టుకోన్నా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యము వహిస్తూవున్నారు. వీరుఅధికారాహారాలను పండించ లనుఅనటం అట్టిబూటకము అనిపిస్తూవున్నది. లేకపోతే యింతమాత్రం పూడికతీయించకపోవటం, కలెక్టర్లు, తహసీలుదారులుగల ఖమ్మంలోనే జరుగతూవుంటే పల్లెలగతి ఏమిటిఅని గోలపెడుతూవున్నారు రైతులు.

నాగర్ కర్నూల్ పాఠశాల పరిస్థితి

నాగరకర్నూల్, జూన్ 25

నాగర్‌కర్నూల్ గ్రామప్రజలు ఒక ప్రకటనలో ఈ విధంగా తెలుపుచున్నారు.

మేము తాలూకా నాగర్‌కర్నూల్ గ్రామ నివాసులము. మాదురదృష్టమో లేక బాలుర వ్రాతాభ్యాసమో మా పాఠశాల పరిస్థితి దినదినానికి తీసికట్టుగా అగుపించిపోవుచున్నది. ఈ స్థితికంతయు స్కూల్ తాత్కాలిక హెడ్ మాస్టర్ ప్రవర్తనయే కారణము.

గతసంవత్సరమునుంచి మీరుదాదాపు 12 గురు విద్యార్థులకు టిసిలు చెప్పడము ఇక ఈ సంవత్సరము జరిగిన 7 వ తరగతి బోర్డు పరీక్షలో 48 విద్యార్థులు కూర్చొనగా అందు సుమారు 12 మంది విద్యార్థులబద్ధ పిల్లవాని ఒక్కంటికి 75-0-0 రూపాయల చొప్పున తీసుకొని ఉత్తత్వులు వ్రాయించినారు. దీనివిషయమై ఇంతకుక్రితం గోలకొండ పత్రికలలో కూడా ప్రచురించియుంటిమి. ప్రభుత్వము ఎట్టిచర్య గైకొనలేదు. ఈ విధంగా విద్యాసంస్థలో కూడా లంచగొండితనము జరిగిన విద్యార్థులకు ఎంతనష్టమో? వేరే పేర్కొనవలసిన పనిలేదు. ఈ సంవత్సరమే ఇక్కడి కొందరుకార్యకర్తలు వేసవి సెలవులలో బహుశుశ్రూషపని రెండు వేల రూపాయలు ప్రభుత్వము వారికి సమర్పించుకొని 9 వ తరగతి పాంక్షన్ చేయించుకు వచ్చినారు. ఈ పరిస్థితులలో అనుభవశాలి, సమర్థుడు అగు హెడ్మాస్టరు కావలెను.

మహబూబునగరం పురపాలక సంఘం

మహబూబ్‌నగరం, జూన్ 25

మహబూబునగర్ పురపాలక సంఘపుఎన్నికలలో కాంగ్రెసు మొత్తం 17 స్థానములుగెలచి పరిపూర్ణ విజయముపొందినది.

(1) కాంగ్రెసుకు 10 సీట్లు పోటీలేకుండనే లభించినవి.

(2) ఏడు స్థానాలకు త్రముపోటీజరిగినది. ఈ ఏడుస్థానాలకు స్వతంత్రఅభ్యర్థులు పోటీచేసినారు. సోషలిస్టు మరియు పి. డి. యఫ్. నాయకులు స్వతంత్ర అభ్యర్థులకు సహాయపడిరి. శ్రీ మక్దూం మొహియొద్దీన్ మరియు ఇతర పి. డి. యఫ్. నాయకులు ఇక్కడ బహిరంగసభలు జరిపి, స్వతంత్ర అభ్యర్థులకు ఓటుతీయవలసిందని ప్రచారముచేసిరి. ఇన్ని ప్రయత్నములు చేసినను కాంగ్రెసు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులకు ఎక్కువ సంఖ్యా ఓట్లతో ఓడించిరి. వోటుచేసిన స్వతంత్ర అభ్యర్థులలో ముగ్గురు డిపాజిట్లు గోల్పోయిరి. మిగిలినవలుగురు స్వతంత్ర అభ్యర్థులకు మొత్తము వేయబడిన ఓట్లలో నాల్గవవంతు కూడ లభించలేదు.

ఎన్నుకోబడిన కాంగ్రెసు అభ్యర్థులు:- డి. శంకర్ రావు అడ్వకేటు, యం. నారాయణరావు అడ్వకేటు, ఏనూరు చిన్నప్పగారు, శ్రీనివాసరావుగారు అడ్వకేటు, అబ్దుల్ మహీదుల్ ఖాన్ వకీలు, అబ్దుల్ ఖయ్యూం వకీలు, ఎస్.చంద్రయ్యగారు, యిబ్రాహీంఅలీగారు, ఖండే రామయ్యగారు, కె. బుచ్చన్నగారు, అబ్దుల్ రహిమాన్‌గారు, పి. కొండారెడ్డి గారు, యం. కిష్టప్పగారు, సౌ. శకుంతలాబాయిగారు, బాషప్ప హరిజన్, బీమయ్య హరిజన్, లక్ష్మీపతిహరిజన్ తుపాకిమాడ వున్నట్లు తెలుస్తున్నది.

నల్లగొండలో పి. డి. యఫ్. కార్యకర్తల పనుపడ్డ

నల్లగొండ, జూన్ 24

నల్లగొండ జిల్లాకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. భద్రదేవ్ నల్లగొండ కలక్టర్‌కు ఒక నివేదిక పంపుతూ పద్నేమునినిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పరిస్థితిని వివరించేయడానికి పి. డి. యఫ్. కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నాడు.

జూన్ 21 వ తేదీన పి.డి.యఫ్. కార్య కర్తలకలాపాలపై ఒక నివేదికను సమర్పించే ఉన్నారని శ్రీభద్రదేవ్ చెబుతున్నాడు. జూన్ 22 వ తేదీన బాణాలపల్లి వద్ద కాంగ్రెసు పార్టీ సమావేశం జరిపినట్లు పి.డి.యఫ్. కార్యకర్తలు ఈసమావేశాన్ని చెల్లాచెదురు చేయడానికి ప్రయత్నించారు. అక్కడున్న కాంగ్రెసువారిని ప్రేరేపించడానికి కాంగ్రెసు వ్యతిరేక నినాదాలుచేశారు. సమావేశాన్ని చెడగొట్టే ఉద్దేశంతో రాళ్ళు కూడా రువ్వారు. కాంగ్రెసు వాలంటీర్లు వీరి ప్రయత్నాలను ఎదిర్చినందున శ్రీయుతులు వెంకటాచారి, జానకిరాములు, మహమ్మద్ ఖాజ, లక్ష్మణ అనువారికి గాయాలుతగిలినవి. లౌడ్ స్పీకర్ కూడా చెడిపోయినది. మరొక లౌడ్ స్పీకరు అమర్చేవరకు సమావేశంనిలచిపోయింది ఓటర్లకు కాంగ్రెసువారిచ్చిన చిట్లు ధ్వంసంచేయడానికి పి.డి.యఫ్. కార్యకర్తలు యింటింటికి వెడుతున్నారు.

ఈ పరిస్థితిని సరిచేసి మునిసిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరుగునట్లు చూడవలసిందని శ్రీ భద్రదేవ్ అధికారులను అభ్యర్థిస్తున్నాడు.

(ఎ.ఎన్.ఎస్)

వరంగల్లుజిల్లాపత్రికారచయితల సమావేశం

ఓరుగల్లు, జూన్ 22

గతరోజు సాయంత్రము వరంగల్ జిల్లావత్రికా రచయితల సమావేశము డా॥ టి. యస్. మూర్తి ఎం.బి.బి.ఎస్ గారి అధ్యక్షతన టౌన్ హాలులో జరిగింది. సమావేశానికి శ్రీయుతులు పాములపర్తి సదాశివరావు "జాతీయ పత్రికా" సంపాదకులు భండారు చంద్రమౌళీశ్వరరావు "ప్రగతిపత్రికా" సంపాదకులు పి. శ్రీనివాసరావు పి. టి. బి, విలేఖరి ఎం. ఎస్. ఆచార్య, ఆంధ్రపత్రిక అల్లుర్టు, వర్కింగ్ జర్నలిస్టు వరంగల్ జిల్లా సమితి ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ రావు దక్కన్ క్రానికల్, ఇనాంరాజనరేంద్ర, దామోదరరావు "చిత్ర విచిత్ర" సంపాదకులు. హాజరయినారు.

ఇంకా వీరేగాక స్థానిక కాంగ్రెసువాదులు శ్రీయుతులు! కాళోజీనారాయణేశ్వరరావు, చెరుకు కాంతయ్య, హయగ్రీవాచార్య మొదలగువారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా కలక్టర్ గారిచే ప్రారంభింపబడిన ఈసమావేశంలో అల్ఖర్టుగారు మాట్లాడుతూ, రచయితల కష్టాలను వార్తాప్రేషణలో కలిగే ఇబ్బందులను గురించి విపులీకరించాడు. తర్వాత శ్రీసదాశివరావుగారు ప్రసంగించుతూ దేశంలో ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులని సంపాదకులని, వేరుపేరుగా, విభాగించటం, ఏమీబాగా లేదని, ప్రేడు యూనియన్‌గా, మారిన వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు, ప్రస్తుతం, ఏమీ చేయలేదని అన్నారు.

తర్వాత శ్రీమతి స్వరాజ్యలక్ష్మి దేవి గారు మరియు భాండారుచంద్రమౌళీశ్వరరావుగారు పత్రికా విలేఖరుల విషయములగురించి ప్రసంగించిన అనంతరం కార్యదర్శి శ్రీనివాసరావుగారి కృతజ్ఞతతో సమావేశం ముగిసింది.

పోలీసులకు, కమ్యూనిస్టులకు సంఘర్షణ

చెన్నూరు, జూన్ 25

మే 17 వ తేదీన బూరుగుపల్లి గ్రామం అడవిలో కమ్యూనిస్టు దళం పదిమందికిపైగా జొన్నాఆడుతూ, పంటలు చేసుకుంటూ వుండగా, పెన్నాల్ పోలీసు శాఖకు తెలియగా వాండ్లు వచ్చికమ్యూనిస్టులపై కాల్పులు గుంచినారు. కాల్పులు జరుపగానే కమ్యూనిస్టుదళం చెల్లాచెదరయి పారిపోగిరి. యిట్టి కాల్పుల ఫలితం ఒక కమ్యూనిస్టు గాయపడట్లు తెలుస్తున్నది. అతను,మరియిద్దరు పట్టుబడ్డారు కూడానూ. గాయపడ్డ కమ్యూనిస్టు పేరు ముత్తయ్య, ఇతని స్వగ్రామం ఖమ్మం తా॥ మంగళగిరి. ఇతడు ఆరు సంవత్సరములనుండి పార్టీలో పని చేయుచున్నట్లు చెప్పుచున్నాడు. వీరిదగ్గర తుపాకిమాడ వున్నట్లు తెలుస్తున్నది.

ఖమ్మం ఆహార పరిస్థితి

హయిదరాబాద్, జూన్ 24

ఖమ్మంమెట్టు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గెల్లా కేశవరావుగారు హయిదరాబాద్ విశ్వేసిని సందర్భములో మాట్లాడుతూ, వారికలిసి ఖమ్మం ఆహారపరిస్థితిని చూచి వివరించగా, ఖమ్మంలో ఆహార పరిస్థితి పట్టణముచుట్టు ప్రక్కల బాగానేవున్నదని లేకనింగు ఉన్న కారణంగా పట్టణప్రజలు వెలవలనుండి ధాన్యాన్ని తెచ్చుకోలేకపోతున్నారనీ, పట్టణంలో లేకనింగు వారు కావలసినంత లేకపోగా సప్లయి చేయలేకపోగా ధరగూడా డాబైటకొరకు దానికన్న పల్లా 1కి 10 రూపాయలు చేడతో విక్రయిస్తున్నారనీ, లేకనింగు తొలగించుట అత్యవసరమని అభిప్రాయపడినారు.

జయప్రకాశ్ నిరశన దీక్ష

పూనా, జూన్ 22

సోషలిస్టునాయకుడు జయప్రకాశ్ నారాయణ నేటిరాత్రి డాక్టరు దిక్షా మెహతా ప్రకృతివికిత్సాలయంలో నిశ్చయించుకొన్న మూడువారాల నిరశనదీక్షను ప్రారంభించారు. వీరినిరశన దీక్ష జూన్ 23వ తేదీనుండి లెక్కలోకి రాగలదు. ప్రస్తుతంజయప్రకాశ్ నారాయణ ఆరోగ్యం నిరశన దీక్షను పూనడానికి అనుకూలంగా ఉన్నదని డాక్టరు దిక్షా మెహతా పత్రికావ్రతినిధులకు తెలిపాడు.

ఈ నిరశనదీక్ష ఆత్మశుద్ధి కొరకై ప్రారంభింపబడినదిగాని ఏ సమస్యల మీదకాదు. ఇట్టిఉద్దేశంతో జయప్రకాశ్ కుఒక సంవత్సరంక్రిత మేజరిగినది.

ఉప్పాన్‌గంజీ ధరలు

గుబ్బాబుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంట్

హైదరాబాదు 25-6-1952

120 కిలో పల్లా ఒక్కంటికి

పసుపు	35-0-0 48-0-0
పెసర్లు	58-0-0 58-8-0
ధనులు పెద్దవి	47-0-0 51-0-0
ఎర్రకందులుదిన్నవి	44-8-0 45-0-0
మినుములు	57-0-0 58-0-0
అంకలు	54-0-0 55-0-0
తులకలు	28-8-0 29-0-0
బెల్లం	35-0-0 37-0-0
చింతగింజలు	10-0-0 11-0-0
మిరుపతిరుగు	50-0-0 70-0-0
చింతపండుకాత్రది	25-8-0 31-0-0
తుల్లిగడ్డ	16-0-0 17-8-0
తనుములు	40-0-0 41-0-0
శనగలు	65-0-0 65-8-0
యిప్పపులుకు	43-8-0 47-0-0
నువ్వులు	75-0-0 95-0-0
ఇలాతివలుకుదిన్నది	68-8-0 69-0-0
ఆముదాలు	61-8-0 62-4-0
పెద్ద కందిపప్పు	65-0-0 66-0-0
చిన్న కందిపప్పు	61-0-0 62-0-0
పెసరపప్పు	76-0-0 79-0-0
మినుపపప్పు	81-0-0 82-0-0
15 శేర్ల తుణుము	
ధనియాలు	12-0-0 12-8-0
ఆవాలు	13-0-0 13-4-0
జీలకర్రలు	6-12-0 7-0-0
వోము	6-8-0 7-0-0
12 శేర్ల తుణుము	
సూపు	13-6-0 13-8-0
ఆముదము	13-12-0 14-0-0
40- శేర్ల తుణుము	
సోంపు	87-0-0 90-0-0
నెయ్యి	145-0-0 175-0-0
బంగారం	తు॥ 18 రు॥ 101-0-0
కాండి	తు॥ 100కి రు॥ 178-0-0

ఈ ప్రకారము తేరోజు అయిన ధరలు వ్రాయించినాముగిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

పగ ముధర

స్విజర్‌లాండ్‌నుంచి తెప్పించిన వాచీల పరుకు పగము పరుకు అమ్ముడు పోయినది. రెండు వారాల తర్వాత ఇప్పటి పగము ధరకు మళ్ళీ దొరకబోవు. 15-17 జ్యూవెల్స్ 3 సం॥ గ్యారంటి యితర గడియారములు ఒక సంవత్సరము మాత్రమే. ప్రతి వాచితో గ్యారంటి సర్టిఫికేటు అందమైన స్ట్రాపు ఒక వెల్వెట్ పెట్టె ఉచితముగా పంపుదుము. పోస్టేజి సేల్ టాక్స్ కలిపియే భారించును. పరుకు వి. పి పి. ద్వారా పంపబడును.

ఉచితము! ప్రతి వాచీతో ఒక అమెరికన్ కట్టులేని ప్లాస్టిక్‌పర్స్ మడత దుస్తువన, కొత్త సంవత్సరపు క్యాలెండరు ఉచితముగా ఇవ్వబడును.

తగ్గించిన ధరలు దిగువ తెలుపబడినవి.



వాటర్ ప్రూఫ్ లేడియం సైజు 10 1/2

నెం.	జ్యూవెల్స్	రు.
1 క్రోంస్టీల్ బ్యాక్	15	49/-
2 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	15	51/-
15 క్రోం స్టీల్ బ్యాక్	17	59/-
16 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	17	61/-



చిన్న గెంట్స్ సైజు 6 3/4

నెం.	జ్యూవెల్స్	రు.
21 వైట్ క్రోంకేస	4	22/-
22 వైట్ క్రోంకేస	7	29/-
3 క్రోం స్టీల్ బ్యాక్	15	39/-
4 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	15	41/-

సెంటర్ సెకండ్ సైజు 9 3/4

నెం.	జ్యూవెల్స్	రు.
23 వైట్ క్రోంకేస	7	30/-
5 క్రోం స్టీల్ బ్యాక్	15	39/-
6 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	15	41/-

కర్వెడ్ సైజు 7 3/4

నెం.	జ్యూవెల్స్	రు.
24 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	5	30/-
7 క్రోం స్టీల్ బ్యాక్	15	39/-
8 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	15	41/-

టానూ సైజు 6 3/4

నెం.	జ్యూవెల్స్	రు.
9 క్రోం స్టీల్ బ్యాక్	15	39/-
10 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్	15	41/-

స్త్రీలకు సైజు 5 1/4

నెం.	జ్యూవెల్స్	రు.
11 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్ సిల్కుపట్టి పాలిష్డ్	15	50/-

స్త్రీలకు సైజు 5 1/4

నెం.	జ్యూవెల్స్	రు.
25 రోల్డ్‌గోల్డు స్టీల్ బ్యాక్ సిల్కుపట్టితో	15	50/-

రౌండు సైజు 8 3/4

నెం.	జ్యూవెల్స్	రు.
26 వైట్ క్రోంకేస రేడియంట్ లేడియం డైల్		22/-

PAERL WATCH CO., Forjett Street, BOMBAY 26.

నేటి రాత్రి నేటి రాత్రి

అజిత్ పిక్చర్సు వారి

'వీర అర్జున్'

ఇదివరకు కర్ణానందముగా వింటిరి.

తారలు:- త్రిలోక్ కపూర్, నిరూపరాయ్, మహీపాల్, వసంతరావు పహల్వాన్, మెహతాబ్ అమీర్ కర్నాటకీ.

ప్యాలెస్ — హయిద్రాబాదు.

ఆట సమయములు మామూలే.

[EDIN]

నేటిరాత్రి 2 వ వారం నేటిరాత్రి

ప్రొడ్యూసర్: డైరెక్టర్: దేవకి బోస్‌గారి

'రత్నదీప్'

లిబర్టీ [డిలక్స్ థియేటర్]

బషీర్‌బాగ్, హయిద్రాబాదు-ద:

ఆటలు సమయములు మామూలే.

బొంబాయి టాకీసు వారి అద్భుత చిత్రరాజం.

ప్రతి చోట ప్రజలను ఉర్రూతలూగిస్తున్నది.

నేటి రాత్రి

'హా'

అతిమనోజ్ఞమై వినోదమివ్వగల అద్భుత చిత్రం.

స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు అందరూ చూడదగినది.

ఇందులో సూరు చూడవలసింది, ఆలోచించవలసింది, చాలా ఉంది.

తల్లి తన హృదయాన్ని విప్పి మీ ముందు వుంచుతుంది.

డైరెక్టర్: బిమల్ రాయ్

నటీనటులు: శ్యామా, భారత్ భూషన్, లీలాచిట్నిస్, మంజు వర్మా,

జమజుద్ మహల్ ★ సెలెక్టు ★ మనోహర్

హయిద్రాబాదు హయిద్రాబాదు సికింద్రాబాదు

ప్రతిరోజు మ్యాటినీ పగలు 3-30 గంటలకు చూపబడును.

చూడండి!

రాయలు అడుకో వారిచే ప్రచురించబడిన "వీరగాథలు" "రాణా ప్రతాపుడు" అను పుస్తకములకు మేము ఏజన్సీ తీసికొనియున్నాము- ఇవి కరీంనగరు, నిజామాబాదు ఆదిలాబాదు, బీదరు, మహబూబ్‌నగరు, నల్గొండ, వరంగల్ మొదలైనజిల్లాలకు జెందిన బడులలో 5 వ తరగతికి, 8 వ తరగతికిని పాఠ్య గ్రంథములుగా నియమింపబడినవి. ఇవి మావద్ద సమృద్ధిగానున్నవి. మొత్తముగా డెప్పించుకొనువారికి మంచి కమీషన్ ఇత్తుము దయచేసి మాకు త్వరగా వ్రాయండి.

మరిపల్లి శంకరయ్య,
3128 కింగ్సువే, సికిందరాబాదు.

ప్రకటన

దేవరకొండ తా॥ ఫకీర్‌పుర గ్రామం కల్లాల పుల్లారెడ్డి మా చిన్నాయనకు సంతానము లేక నన్ను దత్తు తీసికొని వారి పేరఉన్న భూఆస్తి స్థిరచరాస్తులు ప్రమాణంగాపత్రాలు వ్రాసి యిచ్చినారు వారి సేవలోనే ఉన్నాను. పై ఆస్తిపై ఎవరి కైన షాకు ఉండదు.

ఇట్లు
కల్లాల నరసింహా రెడ్డి
వల్దు పుల్లారెడ్డి

ఆయుర్వేద ఇంజక్షనులు
భారతబంధు
ఆంధ్ర, నైజాం, దక్షిణుండియులకు.
రమణ మెడికల్‌హాల్
రాయవలయును
హైదరాబాద్ అడ్రెసుకు వ్రాయండి

నిజాం రిట్సు -

1. భారత బుక్ పెల్లర్సు అండ్ సర్వర్స్, కి. 1 - 875 పుతిలిబావడి, హయిద్రాబాదు. 2. వెంకటేశ్వర చికిత్సాలయం, జనగాం. 3. మురం నర్సయ్యగారు, జనగాం. 4. రత్నాలింగయ్యగారు వరంగల్. 5. పరమాత్మ పార్మసీ షుధిక. 6. ఆదెప్ప శాకయ్యగారు భువనగిరి. 7. కాశీర్ల వెంకటనర్సయ్యగారు సికింద్రాబాదు. 8. యామారాధా కృష్ణగారు మార్కాపేట. 9. గప్తా మెడికల్ స్టోర్సు నల్లగొండ, 10. సి.జి. రావు అండ్ సన్సు నల్లగొండ.

కుటుంబ వ్యవసాయ పద్ధతి

భూస్వామ్య సమస్యలకు ఉత్తమ పరిష్కార మార్గం

కుటుంబ వ్యవసాయ విధానంఅమెరికా గ్రామీణ పరిస్థితులలో సర్వత్రా అనుకూలంగా ఉన్న పాతస్వయపద్ధతి అనేక సంవత్సరాలుగా అమెరికా ప్రభుత్వ వ్యవసాయ విధానాలకు, భూస్వామ్య సంబంధమైన శాసననిర్మాణ పద్ధతులకు పర్యవసానంగా ఈ విధానం మారిపోయింది. రైతులు తాము దున్నే భూమికి తామే యజమానులైపోవాలన్నసిద్ధాంతమే ప్రభుత్వ వ్యవసాయ విధానానికి శాసనాలకు ప్రాతిపదిక.

అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ కుటుంబ వ్యవసాయ విధానమొక కీలకాంశం. ఈ విధానాన్నను సరించి మహోపకారమైన భూస్వాములుగాని. ప్రభుత్వ పక్షపాతాలుగాని ఉండడానికి వీలులేదు. భూమి కౌమందులకు, అజమాయిషీదార్లకు, కర్షకులకు పడుపు ప్రిపడే నిరంతర సంఘర్షణలకు అసలు అవకాశమే లేదు. ఈ మూడు వర్గాల బాధ్యతలు కుటుంబపోషణం ఈ పరిస్థితికి హేతువు. యజమాన్యం, అజమాయిషీ, దానిని పండించే బాధ్యతలన్నీ ఒకే కుటుంబం నిర్వహిస్తుంది.

నేడు అమెరికా వ్యవసాయక్షేత్రాలలో నూటికి 73,3 వంతులు వ్యక్తిగత యజమానుల చేతనే సాగుచేయబడుతున్నది. 1940లో వీరి సంఖ్య నూటికి 61,3 మాత్రమే ఈ కాలంలోనే అమెరికా వ్యవసాయ క్షేత్రాలు పరుగుటువిస్తీర్ణత 174ఎకరాలనుండి పెరిగిపోయింది. దీనికితోడు పాలికాపుల సంఖ్య నూటికి 8, 9నుంది 6,6కు తగ్గిపోయింది.

రైతు తానుదున్నే భూమికితానే యజమాని కావాలని, లేదాయజమాని అయేందుకు అవకాశాలు ఉండాలనీ, అతడు పండించినవంటలో సాధ్యమయినంత ఎక్కువభాగం అతడికి భుక్తంకావాలనీ అమెరికాలో సర్వసామాన్యంగా ఆమోదింపబడుతున్నది. చాలాదేశాల్లో పంటపండించే రైతులకు భూమిలేదు. కనుక, ఇతరుల భూమిలో పంటపండించే అవకాశం కలిగించినందుకుగానీ, తాను భూమి కౌమందుకు పట్టులవిశేష భాగం కట్టివేయడుతున్నారు.

దున్నేరైతే భూమికి యజమాని కూడా అయి ఉండడంవల్ల రైతులు స్వయంసహాయ సూత్రాన్నే అవలంబించడం, ఒకరికమయిన బాధ్యతఇరువురపై సహాయం చేసుకొనడం జరుగుతున్నది. రైతులు సమష్టి కృషితో వారి రోడ్లు వారే బాగు చేసుకుంటారు. అప్పులు తీసుకుంటారు. తీర్చివేస్తారు. వారిస్కూళ్ళు వారే,సొంత ఖర్చుతో ఏర్పాటుచేసుకుంటున్నారు. పిల్లల తండ్రులూ, ఉపాధ్యాయులతో కూడిన సంఘాలు ఆస్కూళ్ళ యాజమాన్యం వహిస్తున్నవి.

కుటుంబ వ్యవసాయ క్షేత్రాలలో చిన్నపిల్లలు ముందుగా పాలుపికికడం నేర్చుకుంటారు. తరువాత క్రమంగా ట్రాక్టర్లను నడపడం, ఇతర పనులను నేర్చుకొని, స్వతంత్రంగా యోధించే పనులు చేయడ మారంభిస్తారు. ఒక రైతుకి కష్టంవస్తే చుట్టుపక్కలవారంతా వచ్చిఆదుకుని, ఒక్కొక్కప్పుడు అతని వ్యవసాయమంతా వాళ్ళే దేసి పెడతారు. అమెరికా వ్యవసాయశక్తికి ఈ కుటుంబ వ్యవసాయ క్షేత్రమే జీవగర్ర. ఇటీవలఅమెరికా జాతీయోత్పత్తులు 1935-39 సంవత్సరాల నడుమ పరగటువైన నూటికి 40 వంతులు పెరిగినవి. యంత్రాలను విశేషంగా ఉపయోగించడం మూలంగాను, పరిశోధనల ఫలితంగాను ఇదివరకున్న తక్కువ అంగబలంతోనే ఈ అధికోత్పత్తి సాధించబడింది.

ప్రస్తుతం ఇతర దేశాలవారిని కూడా అమెరికాలోని ఈ కుటుంబ వ్యవసాయపద్ధతి విశేషంగా ఆకర్షిస్తున్నవి. అనేకదేశాల వ్యవసాయ నిపుణులు అమెరికావచ్చి ఈ పద్ధతులను చూచివెళ్ళి ఈ విధానాలను గూర్చి తమ దేశస్తులకు చెపుతున్నారు. స్వయపాయాభ్యుదయం కోరుతున్న కొన్ని దేశాల ప్రభుత్వాలు అమెరికా వ్యవసాయ నిపుణులను ఆహ్వానించి తమ దేశములో ఇట్టి విధానాలను అవలంబించడానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నారు.

మొత్తంమీద అమెరికాలో వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి, గ్రామీణ సమాజ వ్యవస్థల సౌష్ఠవానికి, కుటుంబ సౌఖ్యానికి ఈ కుటుంబ వ్యవసాయ క్షేత్రమే ప్రధానహేతువు.

రచన:- క్లారెన్స్ మెకార్మిక్

గనోక్వెం
అన్నిరుగలకు గంటలలో గుణము.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., for the Golkonda Publication, Ltd., at the Golkonda Press, Hyderabad (A.P.)

అమకపు పన్ను

హెచ్చింపు కూడదని వర్తకుల మొర

హయిద్రాబాద్, జూన్ 24

హయిద్రాబాద్ కిరాణా వ్యాపారుల సంఘంవారు ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు టెలిగ్రాంలు పంపిస్తూ సేల్సుటాక్సు(అమ్మకపు పన్ను) లో కలుగజేయబోయే హెచ్చింపును విరుద్ధించారు.

"దగుమతి సుంకాలను రద్దుచేసినందువల్ల ఏర్పడే నష్టంవలన అమ్మకపు పన్ను కొంచెము హెచ్చించవలసివుంది. అంతేగాని అంత ఎక్కువగా విధించకూడదు." అని తంతెలిగ్రాంలో ఉంది

మార్క్సు సిద్ధాంతం

ఆచరణ యోగ్యం కాదని డాక్టర్ లోహియా

బొంబాయి, జూన్ 24

సోషలిస్టుపార్టీ విదేశవ్యవహారాల నిపుణుడు డాక్టర్ రామమనోహర్ లోహియా గుజరాత్ సోషలిస్టుపార్టీ మహాసభలో అధ్యక్షోపన్యాసంయిస్తూ పెట్టుబడిదారీ విధానం తనను తానే నశింపజేసికొన్నదిగా ఉంటుందని నిర్దేశించిన మార్క్సిస్టు సిద్ధాంతం ముందెన్నడూ సత్యం కాలేదని చెబుతూ యిలా అన్నాడు.

"నిజానికి మొదటినుంచీ ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోను వివిధ పరిస్థితులు సమన్వయం పొందుతూ వచ్చాయి. ఆర్థిక, రాజకీయ రంగాలలో పాడ యిటీసమన్వయవధానాన్ని అవలంభిస్తూ, సోషలిస్టులు జీవనాధారాన్ని రాజకీయంగా, ఆర్థికంగాఒకే అంతిస్థుకు తీసికొని రావాలని ప్రయత్నిస్తున్నారు.

ప్రజాప్రభుత్వం ప్రజలకొరకుప్రజలచే నిర్వహింపబడాలనే మార్క్సిస్టు ఆదర్శం. ఆ పద్ధతులలో ఆదరణ సాధ్యం కాదు. అధికారం వికేంద్రీకృతమైనపద్ధతి యావత్తూ సమానంగా పంచిపెట్ట బడేవుడే సమాజంలో సమానత్వం నెలకొంటుంది. న్యూఢిల్లీలోని అత్యున్నత పదవియందు ఒక హరిజన బాలికను అధిష్టింప జేయ్యాలని గాంధీజీ తలపెట్టిన ఆదర్శం సిద్ధించేదా ఈ రీతిగానే.

జొంబాయిలో ఆహార సత్యాగ్రహం

ఎల్లాసెస్తుగొని శ్రీ సాలంట్లే అరెస్టు

బొంబాయి, జూన్ 24

మిస్ లీలా దేశ్ముఖ్ నాయకత్వాన ఎదురుచూస్తుంది సోషలిస్టు సత్యాగ్రహులు ప్రభుత్వగోదాములవద్ద సత్యాగ్రహంచేసి అరెస్టు అయినారు. ఈ సహిత సత్యాగ్రహులలో ఒకరు చందులిజ్జనిస్తు గూడా సత్యాగ్రహం చేశారు. ఈ సత్యాగ్రహ దళిత పెట్ట వేలకొలది ప్రదర్శనలు రాగా వివిధ నినాదాలతో ప్రభుత్వగోదాములవద్దకు చేరుకొనవలసి బొంబాయి నగరపు కార్మిక ప్రాంతాలలో ఆహార సత్యాగ్రహానికి పూనుకుని నిరసనను తెలియపుతీసుకుబడినవి.

మహమ్మద్ హుసేన్ అధ్యక్షతన సోషలిస్టుసత్యాగ్రహులు మరణ పూర్వగాని ప్రభుత్వగోదాముల వద్ద అరెస్టయినది. ఇంతవరకు బొంబాయిలో 390 మంది సోషలిస్టు నాలంట్లే ఆహార సత్యాగ్రహిద్యకు పద్ధతులో అరెస్టు వారు. జూన్ 1 వ తేదీన బొంబాయినుండి పూనాకు బయలుదేరిన 41 మంది సోషలిస్టు నాలంట్లే లెజిస్లేటివ్ అసెంబ్లీ భవనాలముందు సత్యాగ్రహంచేయుగలరు.

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు

క్రొత్తసంఘం స్థాపన

హయిద్రాబాద్, జూన్ 24

హయిద్రాబాద్, మైసూర్ సెంట్రల్ ఎన్కైజు కలక్టరేటు నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సమావేశం శనివారము నాడు శ్రీ పి.ఎస్. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతలో యిక్కడజరిగింది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు ఒకసంఘముగా ఏర్పడి దానిని ఇండియా ప్రభుత్వంచే గుర్తింపబడునట్లు చేయుటకు హైసూరు మరియు హయిద్రాబాద్ సెంట్రల్ ఎన్కైజాకలక్టరును కోరడానికి నిర్ణయించుకొన్నారు.

1952-53 సంవత్సరానికి తీసికొనబడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది. శ్రీయుతులు పి.ఎస్. సుబ్రహ్మణ్యం (అధ్యక్షులు) డి.ఎస్.నరసింహరావు (ఉపాధ్యక్షులు), సి. శరభేశ్వరరావు (కార్యదర్శి), జి. నారాయణరావు (సంయుక్త కార్యదర్శి), ఎం.ఎస్ శాస్త్రి (కోశాధికారి).

శ్రీ సి. శరభేశ్వరరావుగారి వందన సమర్పణలతో సభ ముగిసింది.

నల్లగొండ మునిసిపల్ ఎన్నికలు

నల్లగొండ, జూన్ 22

నల్లగొండ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ మొత్తం పంపాదించిన స్థానాలు 7. వీనిలో మూడు పోటీ లేకుండాలభించినవి. పి.డి.ఎఫ్. వారు 10 స్థానాలు సంపాదించుకొన్నారు. మిగతా ఏడుస్థానాలు కమ్యూనిస్టులే నామినేటు చేయబడినవి.

చైనా ప్రజా ప్రభుత్వం

భూసంస్కరణలే సాధించిన ఘనవిజయమని ఆర్. రామనాధన్ ప్రకటన

మద్రాసు, జూన్ 24

కడపటివార్తలలో పొందుపరచబడిన గొప్ప విజయం భూసంస్కరణలనియానైటెడ్ ఫ్రీడమ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు ఆర్. రామనాధన్ నేడు ప్రకటించాడు. ఇటీవల ఒకటిన్నర రోజులపాటు చైనాను వ్యక్తిగతంగా దర్శించిన భారత ప్రతినిధి బృందసభ్యులలో వీరు ఒకరు

చైనా ప్రజాప్రభుత్వానికి గ్రామీణ ప్రజలే పెద్దఅండగా ఉన్నారనీ, చీడ రైతులు స్వయపాయకూలీలు ప్రభుత్వం తమకు భూములయిచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నారనీవారన్నారు. భూములను రైతులకు పంచడమేకాక స్వయపాయానికిఅవసరమైన పరికరాలనుకూడా ప్రభుత్వంవారికి సమకూర్చినందున సూచిస్తూ, ప్రభుత్వం ఈ విధంగా సామాన్య ప్రజల చిరకాల వాంఛలను నెరవేర్చిందని తెలిపారు.

ధాన్య సత్యాగ్రహులు

రిమాండ్‌లో ఉంచబడ్డారు

హయిద్రాబాద్, జూన్ 25

ఆహారధాన్యాలధరల హెచ్చింపును నిరసనగా సత్యాగ్రహంచేసి అరెస్టయిన స్టేట్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వై. ఎస్. రావుగారితో సహా ఆరుగురు సోషలిస్టులు సత్యాగ్రహులు జైలు కస్టడీలో రిమాండు చేయబడ్డారు.

యిప్పుడు జైలులోనున్న మొత్తం సత్యాగ్రహులు 17.

'తుర్క' కరణంగా నేడు జరుగబోయే సత్యాగ్రహం రేపటికి వాయిదా పడింది. రేపు యథాప్రకారం సత్యాగ్రహం మామూలుగా జరుగుతుంది.

మామిడిపండ్ల ప్రదర్శనం

హైదరాబాదుకు ఏడు బహుమతులు

హయిద్రాబాదు, జూన్ 24

మైసూరు విద్యాశాఖ కృషి సంఘం ఆధ్వర్యంక్రింద బెంగళూరు లాల్‌బాగ్‌లో 1952 జూన్ 13 14,15 తేదీలలో యావద్భారత దేశంనుంచి తెప్పించబడిన మామిడిపండ్ల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. దక్షిణభారతంలో ఇటువంటి ప్రదర్శనం ఏర్పాటుకావడం ఇదే ప్రథమవర్యాయం.

ఈప్రదర్శనానికి అనేక రాష్ట్రాల నుంచి మామిడిపండ్లు వచ్చాయి. ఈసంవత్సరం గాలమున పరిస్థితి సరిగా లేక మామిడి కాయలుబాగా కాయకపోయినప్పటికీ హయిదరాబాదు రాష్ట్రం నుంచి కూడా కొన్నిరకాల పండ్లను పంపడమైంది. కొద్దిరకాలను పంపినా ప్రదర్శనానికి వచ్చిన పండ్లలో హయిదరాబాదుకి ప్రథమ బహుమతులభించింది.

బహుమతి నిర్ణయించడానికి నియమించబడ్డ జడ్జీలు, ప్రదర్శనాన్ని చూడటానికి వచ్చినవారు హయిద్రాబాదు మామిడిపండ్ల రకాలనుగూర్చి తెలుసుకోవడానికి ఎక్కువ కుతూహలంయూపారు.

వివిధ రకాల మామిడిపండ్లపరుచుకు, వాటి వినియోగి-పడులోను భారతదేశం అగ్రగణ్యమైంది. హయిద్రాబాదు రాష్ట్రం మామిడిపండ్ల పంటను కొద్దిరకాలకే పరిమితంగాగల బహుమతులు రావడాన్నిబట్టి హయిదరాబాదు మామిడిపండ్ల శ్రేష్ఠత నిరూపణ అవుతున్నది.అధికారిక లెక్కలనుబట్టి మామిడితోటలక్రింద 5 లేం ఎకరాలభూమి మాత్రమే ఉన్నట్లు తెలుస్తున్నది.

ఇటీవల జరుపబడిన పరిశీలనలనుబట్టి హయిద్రాబాదు రాష్ట్రంలో ఉత్తరాది రకాలైనదశహరీ,సుఫేదా,లంగడా పేర్లుగల పండ్లు, దక్షిణాది రకాలైన మల్గోవా, బెనిషాని, నీలం ప్యారీ పేర్లుగల పండ్లు బాగాకాస్తాయని తెలియవచ్చింది.

హయిదరాబాదు శీతోష్ణస్థితి మామిడిపండుకు చాలా అనుకూలమైనది. భారతదేశంలో వండే వెయ్యికి పైగా మామిడిరకాలలో హయిద్రాబాదులోనే 200 కు పైగా కన్పించుతవి. ఇటీవల కొంతకాలంనుంచి మామిడి పంటక్రిందగల భూవిస్తీర్ణం తగ్గిపోతూంది దీనిమీద రైతులుఅశ్రద్ధ చాలా చూపుతున్నట్లు తెలుస్తున్నది. మొగలు చక్రవర్తులకాలంనుంచిహయిదరాబాదుకుగల నారాత్రికి ప్రఖ్యాతిని పునరుద్ధరించవలసివున్నది. ఈరకాల పండ్లను పండించడానికి వాటి పంటను హెచ్చింపడానికీ ఇదే అనువైన సమయం.

మామిడి పండును పండ్లకు రాజు అనిఅంటారు.ఇదియన ప్రత్యామ్నాయ ఆహారపదార్థాలలో ఒకటి కాబట్టి రాష్ట్రంలో దీనిపంటను వృద్ధిచేయవలసిన అవసరమున్నది.

మామిడితోటలు పెంచువారి అవసరాలను తీర్చడానికై స్వయపాయశాఖవారు తమ ఉద్యానకృషి క్షేత్రాలలో కొన్ని రకాల మామిడి పండ్ల అంటులను పెంచడానికి ఏర్పాట్లుచేశారు. కాబట్టి మామిడితోటలు వేయడానికి ఉత్సహించే వారందరూ హయిదరాబాదులో హయిదర్ గూడాలో ఉన్న స్వయపాయశాఖ యొక్క ఉద్యానకృషి నిపుణులతో కలసి సంప్రదించవచ్చు లేదా ఉత్తరాలు వ్రాసి సలహాలుపొందవచ్చును.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్

జూన్ 26 శుక్రవారము

7-00 తెలుగున వార్తలు 7- 15 భావగీతులు లలిత 7. 45 శహనాయ్ (రికార్డులు) 8- 00 ఆంగ్లమునవార్తలు 8-15 భజన: గజేంద్రప్రసాద్ 8-25 ఖ్యాల్‌ఠుంగ్రీ: త్యాగరాజ్ బిల్గ్రామి 8-40 కానూన్‌వాద్యము: హనీఫ్ మహమ్మద్ 8 50 గీత్ రాస్ ప్రసాద్ 9-00 ఉర్దూలో వార్తలు 9-15 పరిసరపూప్తి 12-30 ఆనందలహరీ(రికార్డులు) 12-50 మహారాష్ట్రమున వార్తలు 1 00 వాయిద్యసంగీత్(రికార్డులు) 1 10 గానాబుష్ రికార్డులు 1- 30 ఆంగ్లమునవార్తలు 1-10 గోష్ఠిగీతావళి (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు 2-00 పరిసరపూప్తి 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6- 00 ఆంగ్లమునవార్తలు 6-10 స్థానికప్రకటనలు 6-15 భావగీతుల లలిత 6- 45 గ్రామసీమ రాయధిక్తి హరికథా కాలక్షేపం టి. వి. బ్రహ్మణ్యశాస్త్రి 7- 00 తెలుగునవార్తలు 7 15 గ్రామసీమ "రామభక్తి" (తరువాయి) విశేషములు ఈ రెట్టధరలు, వాతావరణము 7-45 కన్నడమునవార్తలు 8 00ఉర్దూలో వార్తలు 8- 15 వార్తావిమర్శ ఆర్. కె పరమహంస 8-30 ఖ్యాల్ మాల్కౌంస్: త్యాగరాజ్ బిల్గ్రామి 8- 45 కానూన్‌వాద్యము: హనీఫ్ మహమ్మద్ 9-00 ఆంగ్లమునవార్తలు 9- 15 హిందీలో వార్తలు 9 30 బంగ్లనివుక్తి నాటక రచన:-పంతులశ్రీరామశాస్త్రి 10-00 గీతాంజలి (రికార్డులు) 10- 15 ప్రసారపూప్తి.

మద్రాసు రాష్ట్రానికి ఆహారపు పాకెట్లు

న్యూయార్కు, జూన్ 24

మద్రాస్ రాష్ట్రపు కొటక ప్రాంతాలలో 210 ఆహారపు పాకెట్లను ఒక్కొక్కటి పది డాలర్ల విలువగలది పంచడానికై 'కేర్' సంస్థ ఏర్పాట్లు చేసింది. న్యూయార్కు టైమ్స్‌లో ఒక శీర్షిక ప్రచురిస్తూ వెయ్యి డాలర్లను ఇవ్వడానికి బర్జీనియావారు ఒకసూచన చేశారు. దీనిపై విరాళాలు పోగు చేసి ఆహారపు పాకెట్లు మద్రాస్ రాష్ట్రానికి పంపడానికి ఏర్పాటుచేయబడినవి.

నాలుగు రాష్ట్రాల్లో స్టేట్ కరెన్సీ

శ్రీ దేశముఖ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25

ప్రస్తుతం మధ్యభారత్, రాజస్థాన్, హైదరాబాద్,తిరువాన్కూర్ కొచ్చిన్లలో (4 మాజీ సంస్థానాలు) సంస్థాన కరెన్సీలు అమల్లో ఉన్నాయని పార్లమెంటులో ఆర్థికమంత్రి దేశముఖ్ తెలిపారు. స్టేట్ కరెన్సీ స్థానే ఐ. జి. అమలుకు తెస్తున్నందున వస్తువినిమయాన్ని విస్తున్నదా అన్న ప్రశ్నకాయన పూర్తిగా స్టేట్ కరెన్సీ రద్దయ్యేవరకూ ఆ విషయం తేలదని చెప్పారు.

పార్టు బి రాష్ట్రాలచట్టం (1951) ప్రకారం 1951 ఏప్రిల్ 1వ అమల్లో ఉన్న కరెన్సీ 1953 మార్చి 31 వరకు అయా సంస్థానాల్లో అమల్లో ఉంటుంది.

అబిదలీజఫర్ భాయ్

ఆల్విన్ మెటల్ వర్క్సు తగాదా విషయంలో నగరానికి రాక

హయిద్రాబాద్, జూన్ 25

ఆల్విన్ మెటల్ వర్క్సు లాకౌట్ కుసంబంధించినవివిధ విషయాల్లో పరిష్కారాన్ని సూచించడానికిగాను స్థానిక ఐ.ఎన్.టి.యు.సి. ఆహ్వానంపై భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబిదలీ జఫర్ భాయి నేడుహయిద్రాబాదుకు వచ్చాడు జఫర్ భాయి రెండురోజులు నగరంలో ఉంటాడు. ఇతర కార్మిక సమస్యలపైకూడా యీతడు అభిప్రాయాన్ని యిస్తాడు.

నేడీయన ఐ.ఎన్.టి.యు.సి. అత్యవసర సమావేశంలో పాల్గొన్నాడు. జఫర్ భాయి కార్మిక మంత్రి వి.వి.రాజను యితర అధికార అనధికార ప్రముఖుల్ని కలుసుకొంటాడుకూడ.

హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన సంఖ్య (15) 23-6-1952.

స్కూల్ ఆఫ్ ఇండియన్ మ్యూజిక్ అండ్ డాన్సింగ్, హైదరాబాదు-దర్కాలో యొక్క ప్రిన్సిపాల్ పదవికోసం దరఖాస్తులు కావలెను ప్రకటన ఉద్యోగం ఖాళీగావచ్చునని తెలుపుటకు మాత్రమే. ఈ ఖాళీ సంఖ్య పెరగవచ్చును లేక తగ్గవచ్చును. ఈ ఉద్యోగం, హయిద్రాబాదు సివిల్ సర్వీస్ రెగ్యులేషన్సు ప్రకారం గజిటెడ్ మరియు పర్మనెంటు అయినది. పెన్షన్ కూడా ఇందుకలదున్నది. నియమితులైన అభ్యర్థి రెండు సంవత్సరాల కంటు ప్రొబేషనర్‌గా పనిచేయాలి అతను పెంటనే డ్యూటీలో చేరి. హయిద్రాబాదు నగరంలోనే పనిచేయవలసియుండును. భారతదేశీయులు ఇండియన్ ఆర్మ్సులో కాని,15 సంవత్సరాలు హయిద్రాబాదు రాజ్యంలో వుండిన వారికి ప్రాముఖ్యత వుంటుంది. హయిద్రాబాదు ప్రభుత్వంచే రిక్రూటు చేయబడిన వారు కూడా అర్హులే. మరతులు పూర్తిచేసి ప్రభుత్వోద్యోగులు సక్రమమైన మార్గములద్వారా దరఖాస్తులు పంపుకోవలెను. హయిద్రాబాదు ప్రభుత్వానికి చెందని ఇతర ప్రభుత్వోద్యోగులు, నియమితులైనవో, వారి ప్రభుత్వం వారిని అందుకోసం విడుదలచేయుటకు అంగీకరించినదని, వారి డిపార్టుమెంటు ముఖ్యాధికారి దర్శిపై చేయవలసియుండును. డిపార్టుమెంటు ముఖ్యాధికారి దరఖాస్తును పంపుతూ వ్రాసిన నోటుచాలదు. ఏ ప్రత్యేక ఉద్యోగానికి అభ్యర్థియొక్క అర్హతను గూర్చి పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎటువంటి సలహా ఇవ్వజాలదు. తాము అందుకు యోగ్యులైనదీ కానిదీ అభ్యర్థులే చూచుకొని, దరఖాస్తుపంపుకొనుట ఎంతకాలికు ఉపయోగకరమో వారే ఆలోచించుకోవలెను.

యోగ్యతలు :-

(అ) భారతీయ సంగీతాన్ని, నృత్యాన్ని సర్వే, పరిగణన పొందిన ఒక సంస్థనుంచి డిగ్రీ లేక డిప్లోమా పొందవలెను. లేక భారతీయ సంగీతం అప్లైడ్‌గా తీసుకొని ఏ పరిగణింపబడిన విశ్వవిద్యాలయంనుంచి, ఏ విషయంలోనైనా గ్రాడ్యుయేషన్ పొందవలెను. (ఆ) డిగ్రీ, డిప్లోమా లేక గ్రాడ్యుయేషన్ అనంతరం, మూడు సంవత్సరాల బోధనానుభవం వుండాలి పరిగణింపబడిన భారతీయ సంగీతసంస్థలో అయితే ప్రాముఖ్యత వుంటుంది. (ఇ) పరిగణింపబడిన సంగీతసంస్థలో పాలనానుభవం వుంటే ప్రాముఖ్యత వుంటుంది.

విధులు :

పాలనా పరియు హిందూస్థానీ లేక కర్ణాటక సంగీత బోధన.

వేతనం :-

ఐ. జి. రూ. 25 -250-15-370-370. ఇ. బి. 15-430-20-550.

వయస్సు :-

12 జూలై 1952 నాటికి 25 సంవత్సరాలకు తక్కువనూ, 45 సంవత్సరాలకు ఎక్కువనూ వుండకూడదు.

షరా :- 1.

హయిద్రాబాదు ప్రభుత్వోద్యోగుల విషయంలో, వారు అదివరకే మూడు సంవత్సరాలు ప్రభుత్వోద్యోగంలో పూర్తయితే వారికి వయస్సులో రియాయితీ ఇవ్వబడుతుంది.

షరా : 2.

6-4-1951 తేదీనాటికి జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్సు సర్క్యులరు నెం. 2935 /G. A. D. S/ F, 58. CIR/50 ప్రకారము హైదరాబాదు గవర్నమెంటు సర్వీసునుండి తగ్గించినవారికి వయస్సు నిబంధన సడలించబడును- వారు ఇదివరకు పనిచేసిన సంవత్సరములు వారి నిజమైన వయస్సునుండి తగ్గించగా, ఆ వయస్సు కోరబడిన పెద్దవయస్సుకంటె 3 సంవత్సరములకు మించియుండకూడదు. ఆ విధంగా మరియూ హైదరాబాదు గవర్నమెంటుసర్వీసులో పనిచేసిన సంవత్సరములు వారి వయస్సు తగ్గించి తమ ఆధీనపు విడుదలయిన ఆఫీసు ఉద్యోగి నుండి సర్టిఫికేటు తేవలెను. అతడు 1-1-49 తేదీనగాని, అంతకుతరువాతగాని, గవర్నమెంటు నిబంధనలు తగ్గించుటచే, తన్ను తగ్గించినట్లున్నూ, అట్లు తగ్గింపబడినవనూ, సర్కారులో తాను ఉద్యోగముచేయుటకు అర్హుడని సర్టిఫికేటు తేవలెను.

సలహాలతో దరఖాస్తు నిర్ణయఫారములు ఈ కార్యాలయమునందు ఆఫీసు పనిచేయు గంటలలో ఉ- 10 గం॥ ల నుండి 3 గంటల లోపు (ఆదివారములు, గజెట్‌లో ప్రకటించబడిన సెలవు దినములు కాక) ఒక రూపాయిని స్వయంగాగాని, లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు, డ్రాఫ్టులు, మరియు స్టాంపులు ఏ మాత్రము అంగీకరించబడవు. కొన్ని కొన్ని సమయాలలో మనియార్డర్లు ఆలస్యముగా చేరుట సంభవించునుగాన రసీదును ముందుగానే, ఈ కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను, ఏ ఉద్యోగమునకు దరఖాస్తు కావలసియున్నది తమ పూర్తి చిరునామాతో సహా మనియార్డరు కూపనులో తెలియపరచ వలెను.

నియమిత ఫారముపై దరఖాస్తులు 12 జూలై 1952 కు ముందు ఈ కార్యాలయానికి చేరవలెను. ప్రభుత్వోద్యోగులు నిర్ణీత ఫారముపై వైతేదీనాడు గాని అంతకుముందుగాని అడ్వాన్సుకాపీని పంపవచ్చును. కాని అసలు దరఖాస్తు సరియైన మార్గముద్వారా 26 జూలై 1952కు ముందు చేరవలెను.

దరఖాస్తుదారులందరూ హయిద్రాబాదు డ్రైజరీలోగాని, లేక స్టేటు బ్యాంకులోగాని రూపాయలు అయిదు దరఖాస్తు ఫీజు క్రింద మేజర్ హెడ్ 36, మిస్లేనియస్ డిపార్టుమెంట్సు మైనర్ హెడ్, పబ్లిక్ సర్వీస్ కమీషనర్ పేర జమకట్టి అట్టి రసీదును దరఖాస్తుతో జతపరుపవలెను. స్టేటు వెలుపలి దరఖాస్తుదారులు అయిదు రూపాయలు మనియార్డరుచేసి దాని రసీదును దరఖాస్తుఫారముతో జతపరిచి కార్యదర్శి పబ్లిక్ సర్వీసు కమీషన్‌కు పంపవలెను. బ్యాంకుకు కాదు. షెడ్యూల్డు క్యాస్టు వారికి దరఖాస్తుఫీజు రు. 1 4-0 దరఖాస్తుఫీజు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇచ్చివేయుట, మరియొకరికి బదిలీచేయుట జరుగదు. పోస్టల్ ఆలస్యము వలన, అసంపూర్తికి ఈ కార్యాలయానది ఏ బాధ్యతా ఉండబోదు. సిఫారసులకైప్రాముఖ్యతలేదు అభ్యర్థులు అర్హతలేనివారుగా పరిగణింపబడుదురు.

కార్యదర్శి,
పబ్లిక్ సర్వీస్ కమీషన్.
సైఫాబాదు హయిద్రాబాదు (ద)

నేటి రాత్రి నేటి రాత్రి
బాలీ — సోదరీమణుల
రాగ్‌రంగ్

తారలు.- ఆశోక్‌కుమార్, గీతాబాలి, రమాదేవి, సుధాబాలి జానకీదాస్, మరియు జాని.
నిషాత్ మరియు ప్యారమౌంటు
ఫోన్: 4792 హైదరాబాదు. ఫోన్: 7230 సికింద్రాబాదు.

నిజామాబాద్‌లో సారవంతమైన భూమి వేలం
29 జూన్ ఆదివారం ఉ॥ 10 గంటలకు.
పోచమ్మ వీధిలో నిజామాబాదు స్టేటుబ్యాంకుకు దగ్గరగా, విజయ టాకీసుకు ఎదురుగా జనాభావున్న ప్రదేశంలో వుంది. 7 భాగాలు గల ఈ భూమి వైశాల్యం 377 నుంచి 700 చదురపు గజాలు. నిజామాబాదు టౌన్ ప్లానింగ్ మరియు మునిసిపాలిటివారిచేత మంజూరీ తీసుకోబడింది.
19 జూన్ 1952 ఉదయం 10 గంటలకు మూడవమారు వేలం వేయబడుతుంది.
నోటు: వేలంక